






# మనం
## ఖమ్మం
### భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

బధవారం | 22 | మార్చి | 2023 | పేజీలు : 15


# కోరిన సీట్లు ఇవ్వకుంటే పొత్తులకు నో...

**బిఆర్ఎస్‌తో దోస్తీపై సిపిఎం, సిపిఐ అవసరమైతే ఒంటరిగా బరిలోకి...**

**భద్రాద్రి, మార్చి 21(మనం ఏజెన్సీ ప్రతినిధి) :** రానున్న అసెంబ్లీ ఎన్నికల కు వామపక్షాలు తమ శ్రేణులను సిద్ధంచేస్తున్నాయి. బిఆర్ఎస్ తో పొత్తులు ఉంటాయనే ప్రచార నేపథ్యం లో తమదైన శైలి లో సీపీఎం, సీపీఐ పార్టీలు వ్యూహాత్మకం గా అడుగులు వేస్తున్నాయి ! ఒక పక్క బిఆర్ఎస్ తో పొత్తు ఉంటుందనే సంకేతాలు ఇస్తూనే, అవసరమైతే ఒంటరి గానైనా బరిలోకి దిగుతామంటూ సందర్భానుసారంగా ప్రకటనలు జారీ చేస్తున్నాయి. ఇంకో వైపు తమ కార్యకర్తలను కదనరంగానికి సిద్ధం చేసేలా కార్యక్రమాలు చేపడుతున్నాయి ! తాజాగా సీపీఎం రాష్ట్ర వ్యాప్తం గా జనచైతన్య యాత్రలు చేపట్టింది. త్వరలో సీపీఐ కూడా ప్రజల్లోకి వచ్చేందుకు కార్యక్రమాన్ని రూపొందిస్తోంది ! ఈ యాత్రల సందర్భంగా నిర్వహిస్తున్న సభల్లో బిఆర్ ఎస్ తో పొత్తుల విషయమై కూడా వామపక్ష నేతలు చేస్తున్న వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో ఆశక్తి రేపుతున్నాయి !

తాజాగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం జనచైతన్య సభల్లో మాట్లాడుతూ తమకు బలముండీ, తాము కోరుతున్న అసెంబ్లీ స్థానాలను తమకు కేటాయించకుంటే పొత్తులపై పునరాలోచించాల్సి ఉంటుందని బిఆర్ఎస్ ను ఉద్దేశించి ప్రకటన చేశారు. ముఖ్యంగా భద్రాచలం అసెంబ్లీ విషయమై ఈ ప్రకటన చేసినట్లు తెలుస్తోంది. గతం లో వరుసగా ఏడు సార్లు సిపీఎం గెలిచిన భద్రాచలం నియోజకవర్గాన్ని వచ్చే ఎన్నికల్లో పొత్తుల్లో భాగం గా తమకే కేటాయించాల్సి ఉంటుందని తమ్మినేని పేర్కొన్నారు. భద్రాచలంను తాము వొదులుకునే ప్రశక్తే లేదని, భద్రాచలం తో పాటు, మిగతా తాము కోరుతున్న స్థానాలు 2లో...

# రాష్ట్ర ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు

### మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



**ఖమ్మం, మార్చి 21(మనం బ్యూరో) :** నూతన తెలుగు సంవత్సరాది శోభకృత నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ రాష్ట్ర ప్రజలందరికి శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో జరుపుకోవాలని మంత్రి పువ్వాడ ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ నూతన తెలుగు సవంత్సరంలో తెలంగాణ ప్రభుత్వ కృషి, దైవకృపతో బ్రహ్మాడంగా పంటలు పండుతాయని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర వస్తుందన్నారు. రైతు సంక్షేమ ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం మాత్రమేనని అన్నారు. గడచిన ఎనిమిదేళ్ళలో మనం దుర్భిక్షాన్ని ఎరుగమని, పంటలు ఇబ్బడి ముబ్బడిగా పండినాయని అన్నారు. పండించిన పంటలను కేంద్ర ప్రభుత్వం కొనలేని స్థాయికి నేడు రైతాంగం ఎదిగింది అని చెప్పడానికి గర్వంగా ఉందన్నారు. ఈ శోభకృత నామ సంవత్సరంలో మరింత సంక్షేమం, అభివృద్ధి సాధిస్తామని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వం లో ఖమ్మం జిల్లా మరింత 2లో...

# కొత్త ఆశలతో ఉగాదికి స్వాగతం

**– కష్టాలు తొలగి, కొత్త ఆశలతో జీవించాలి**
**– ప్రతి ఇంట షడ్రుచుల ఉగాది శుభాలు**
**– ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు ఎంపీ నామ నాగేశ్వరరావు ఉగాది పండుగ శుభాకాంక్షలు**



**ఖమ్మం, మార్చి 21 (మనం బ్యూరో) :** శ్రీశుభకృత్ నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఇక్కడ పత్రికలకు ప్రకటన విడుదల చేశారు. హిందువులు అత్యంత ఇష్టంగా జరుపుకునే తొలి పండుగ ఉగాదిని అంతా సంతోషంగా కన్నులపండువగా జరుపుకోవాలన్నారు. తెలుగుదనం ఉట్టిపడేలా పండుగను ప్రజలు అత్యంత ఉ త్సాహంతో భక్తి శ్రద్దలతో శోభాయమానంగా జరుపుకోవాలని నామ ఆకాంక్షించారు. కొత్త సంవత్సరంలో జీవితాల్లోని నీలినీడలు తొలిగిపోయి, సరికొత్త ఆశలతో ఉల్లాసంగా గడపాలని నామ అన్నారు. ఈ కొత్త సంవత్సరం అంతా సరికొత్త విజయాలతో సంతోషం ప్రతి ఇంట పొంగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరి ఇంట ఈ ఉగాది శుభాలను తీసుకొస్తుందని ఆశిస్తున్నానని అన్నారు. ఉగ అంటే నక్షత్ర గమనం.ఆది అంటే మొదలు అని అర్థం. అంటే ఈ సృష్టి, ప్రపంచ నక్షత్ర గమనం మొదలైనటువంటి మొదటి రోజే ఉగాది అని నామ పేర్కొన్నారు. పాశ్చాత్యులు జనవరి ఒకటో తేదీని కొత్త సంవత్సరంగా భావిస్తే, తెలుగు వారు మాత్రం ఉగాది రోజునే 2లో...





### ప్రజా సమస్యలు గాలికొదిలేసి

# మత విద్వేషాలు రెచ్చగొడుతున్న బీజేపీ

–సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం
– రాజ్యాంగాన్ని ద్వంసం చేయడానికి బీజేపీ కుట్రలు
– కొత్తగూడెం లో జన చైతన్య యాత్రకు ఘన స్వాగతం

**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 21 (మనం ప్రతినిధి) :** ప్రజాసమస్యలు వదిలేసి ప్రజల మధ్య మత విశేషాలు రెచ్చగొడుతూ బిజెపి పాలన సాగిస్తోందని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. సిపిఎం జనచైతన్య యాత్ర కొత్తగూడెం చేరుకున్న సందర్భంగా ఇల్లందు క్రాస్ రోడ్డు నుండి బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రైల్వే స్టేషన్ వద్ద సభ నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కీ బాలరాజు అధ్యక్షతన జరిగిన సభలో తమ్మినేని మాట్లాడుతూ, లౌకిక భావాల వ్యాప్తి కొరకు ప్రజలను చైతన్యం చేయడానికే జన చైతన్య యాత్ర జరుగుతుందని అన్నారు.కేంద్రంలో రెండోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగంలో పొందుపరిచిన 2లో...

## కోరిన సీట్లు ఇవ్వకుంటే పొత్తులకు నో..

(మొదటి పేజీ తరువాయి)

కూడా ఇవాల్సిందేనని ఆయన అన్నారు. బిజెపి మతతత్వ ప్రమాదం నుండి తెలంగాణా ను కాపాడే లక్ష్యం తోనే వామపక్షాలు బిఆర్ఎస్ తో పొత్తు కు సిద్ధమైనట్లు ఆయన తెలిపారు. ఈ సాకుతో తమను తక్కువగా అంచనా వేయడం సరికాదని ఆయన పరోక్షం గా వ్యాఖ్యానించారు. కేంద్రం లో బిజెపి ని గద్దె దించడం, రాష్టం లో బిజెపి బలపడకుండా అడ్డుకోవడం అనేది తమ ప్రధాన రాజకీయ విధానమని తమ్మినేని ఆ సభల్లో స్పష్టం చేస్తున్నారు. ఇందులో భాగంగానే మునుగోడు లో సీపీఎం, సీపీఐ బిఆర్ఎస్ కి మద్దతు ఇచ్చి గెలిపించాయని ఆయన చెప్పారు. తమ మద్దతు లేకుంటే బిఆర్ఎస్ గెలుపు సాధ్యమయేది కాదని ఆయన అన్నారు. రోజు రోజు కి తెలంగాణ లో విస్తరించేందుకు బిజెపి మతాల మధ్య, కులాల మధ్య చిచ్చు పెడుతుందని అన్నారు. ఈ దృష్ట్యా బిజెపి ని నిలువరించే లక్ష్యం తోనే సీపీఎం, సీపీఐ పార్టీలు బిఆర్ఎస్ తో పొత్తు కు ముందుకొచ్చినట్లు తెలిపారు. ఇదే క్రమంలో తాము బలం గా ఉన్న స్థానాలను వొదులుకోబోమని ఆయన అన్నారు. తమను కరివేపాకు లా వాడుకోవాలని చూస్తే, తాము కరివేపాకులం కాదు, పచ్చిమిరపకాయలం అని తెలియజెప్పాల్సి ఉంటుందని తమ్మినేని పొత్తుల విషయమై ఘాటైన వ్యాఖ్యలు చేశారు.

ఇటీవలనే సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు కూడా పొత్తుల విషయమై ఒక మీడియా ఇంటర్వ్యూ లో ఇదే రకమైన వ్యాఖ్యలు చేశారు. కొత్తగూడెం అసెంబ్లీ స్థానంలో సీపీఐ ఖచ్చితంగా పోటీ చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. పొత్తులు కు సిద్ధపడటం అంటే తమకు ముఖ్యమైన స్థానాలను వొదులుకోవటం కాదని కూనంనేని అన్నారు. కొత్తగూడెం లాంటి బలమైన స్థానాలు తమకు కేటాయించనపుడు పొత్తుల అవసరమే లేదని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్ర వ్యాపితం గా పొత్తుల్లో భాగం గా సీపీఎం, సీపీఐ చెరో పది అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేసే ఆలోచన లో ఉన్నట్లు తెలుస్తోంది. ఇదే సందర్భం లో కొంత పట్టువిడుపులతో వ్యవహరించాలని కూడా ఆ పార్టీ ల నాయకత్వం భావిస్తున్నట్లు సమాచారం ! ఉమ్మడి ఖమ్మం జిల్లా లో పాలేరు, ఖమ్మం, మధిర, భద్రాచలం స్థానాల్లో సీపీఎం పోటీ కి సిద్ధమవుతుండగా, వైరా, కొత్తగూడెం, పినపాక స్థానాలను సీపీఐ కోరుతున్నట్లు సమాచారం

తొలుత పాలేరు ను సీపీఐ కూడా అడిగేందుకు సిద్ధ పడగా రెండు పార్టీ ల చర్చల్లో ఒక అంగీకారం కు వచ్చినట్లు ఆ పార్టీ నాయకులు తెలిపారు. వామపక్షాలు కోరుతున్న స్థానాల్లో తమ మధ్య విభేదాలు ఉండకూడదనే ఉద్దేశ్యం తో సిపీఎం, సీపీఐ పార్టీల రాష్ట్ర స్థాయి నాయకత్వం ఉమ్మడి గా సమావేశమై ఏకాభిప్రాయంకు వచ్చినట్లు తమ్మినేని తెలిపారు. రాష్ట్ర వ్యాపితం గా పోటీ చేసే స్థానాల విషయమై లో సీపీఎం, సీపీఐ మధ్య ఏ రకమైన భిన్నాభిప్రాయాలు లేవని తమ్మినేని, కూనంనేని వేర్వేరు సందర్భాల్లో ప్రకటించారు. ఇదో మంచి సాంప్రదాయం అని, వామపక్ష ఐక్యత కు శుభపరిణామం గా రెండు పార్టీల కార్యకర్తలు, అభిమానులు భావిస్తున్నారు. తామిద్దరమూ తొలుత పొత్తులతో సహా అన్ని విషయాల్లో నూ ఐక్యం గా ఉండాలని రెండు పార్టీ లు నిర్ణయించాయి. ఇద్దరూ విడి విడి గా ఉండటం తో ప్రతి ఎన్నికల్లోనూ నష్ట పోతున్న గత అనుభవ దృష్ట్యా రానున్న ఎన్నికలు కు ఏకాభిప్రాయం తో వ్యవహరిస్తుండటం విశేషం ! 2014 ఎన్నికల్లో సీపీఐ కాంగ్రెస్ తో వెళ్లగా, సీపీఎం వైఎస్ఆర్ కాంగ్రెస్ తో వెళ్ళింది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, తెలుగుదేశం తో కలసి సీపీఐ మహాకూటమి గా ఏర్పడి పోటీ చేసినా ఫలితం దక్కలేదు. సీపీఐ పోటీ చేసిన స్థానాల్లో తెలుగుదేశం, కాంగ్రెస్ ఓట్లు బదిలీకాక తాము నష్టపోయినట్లు కూనంనేని వివరిస్తున్నారు !

అదే 2014 లో సీపీఎం కొన్ని ప్రజాసంఘాలు ను కలుపుకొని బహుజన లెఫ్ట్ ఫ్రంట్ ఏర్పాటు చేసి ఎన్నికల్లో పోటీ చేసింది. ఆ ప్రయోగం వికటించడం తో ఒక్క స్థానం లోనూ గెలుపొందలేకపోయింది. ఫలితం గా తెలంగాణ అసెంబ్లీ లో సీపీఎం, సీపీఐ పార్టీలకు ప్రాతినిధ్యం లేకుండా పోయింది. ఈ రకమైన గత పరిణామాల పర్యవసానాలను చర్చించిన రెండు పార్టీ లు ఒక్కటి గా ప్రజాక్షేత్రం లో నిలబడేందుకు ప్రణాళిక రూపొందించుకుంటున్నాయి. బిఆర్ఎస్ తో పొత్తులు కు ప్రాధాన్యత ఇస్తూనే, మరో వైపు రెండు వామపక్షాలు ఇప్పటినుంచే ఐక్యం గా ఉండేందుకు భూమిక సిద్ధం చేస్తున్నాయి. ఇందు కోసం ఏప్రిల్ 9 న హైద్రాబాద్ లో సీపీఎం, సీపీఐ పార్టీల ఉమ్మడి సమావేశం ఏర్పాటుచేస్తున్నారు. ఆయా పార్టీల జాతీయ కార్యదర్శులు పాల్గొనే ఈ సమావేశం కు మండల, జిల్లా స్థాయి నాయకులను ఆహ్వానిస్తున్నారు.

ఈ రకమైన వ్యూహం తో కేసీఆర్ ను ఇరుకున పెట్టి తాము కోరుతున్న స్థానాలను సాధించడం తో పాటు, రెండు పార్టీల కార్యకర్తలు, వామపక్ష శ్రేణుల్లో భరోసా కల్పించేందుకు సీపీఎం, సీపీఐ ప్రయత్నిస్తుండటం గమనార్హం.

## దరిపల్లి కళాశాలలో ఉచితంగా క్యాంపస్ రిక్రూట్మెంట్ స్కిల్స్ ట్రైనింగ్



**ఖమ్మం, మార్చి 21(మనం న్యూస్) :** ఖమ్మం యువతి యువకులకు ఫ్రీ క్యాంపస్ రిక్రూట్మెంట్ స్కిల్స్ ట్రైనింగ్ పై ఏడు రోజుల వర్క్ షాప్ ను నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి కిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వర్క్ షాప్ లో భాగంగా ప్రతి విద్యార్థిని విద్యార్థికి సాఫ్ట్వేర్ రంగం నందు ఉపాధి అవకాశాలకు కావలసిన ట్రైనింగ్ సెషన్స్ని డేర్ కళాశాల, హెచ్ ఆర్ కో ప్రతినిధులు హర్షరెడ్డి, కార్తీక్ మరియు హేల్సన్ సాఫ్ట్వేర్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించబడును.ఈ వర్క్ షాప్ లో భాగంగా నూతన టెక్నాలజీస్ అయినా రోబోటిక్స్, జావా, టెస్టింగ్, ఇండస్ట్రీ ఆటోమేషన్ టోస్కా, ఐఏఎస్ఈ, కమ్యూనికేషన్ స్కిల్స్, రెస్యూమ్ ప్రిపరేషన్ మరియు తదితర రంగాల మీద అవగాహన కల్పించబడును.వర్క్ షాప్ డేట్స్: 27 మార్చి 2023 నుంచి 02 ఏప్రిల్ 2023 వరకు సమయం: సాయంత్రం నాలుగు గంటల నుంచి ఏడు గంటల వరకు ప్రాంగణం: డేర్ కళాశాల, ఖమ్మం ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి కిరణ్, కరస్పాండెంట్ దరిపల్లి స్వాతి, హేల్సన్ ప్రతినిధి సతీష్, ప్లేస్మెంట్ కోఆర్డినేటర్ లాలు, రవిచంద్ర, ప్రసన్న మరియు వంశీ పాల్గొని ఈ అవగాహన వర్క్ షాప్ కి ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది. రిజిస్ట్రేషన్ లింక్: http://www.tinyurl.com/–aripallyTraining23 సంప్రదించవలసిన ఫోన్ నెంబర్:9642096424, 8861629823.

## ప్రజా సమస్యలు గాలికొదిలేసి..

(మొదటి పేజీ తరువాయి)

ప్రజాస్వామ్యం, లౌకిక తత్వం, ఫెడరలిజం, సామాజిక న్యాయం, ఆర్థిక స్వావలంబన, వంటి అంశాలపై దాడి చేస్తుందని ఆయన ఆరోపించారు. ఆర్ఎస్ఎస్ కనుసన్నలలో పరిపాలన చేస్తున్న బిజెపి తన అసలు ఏజెండా అయినా హిందుత్వ రాష్ట్ర స్థాపన కోసం హిందూ, ముస్లింలు, క్రైస్తవుల మధ్య మత ఘర్షణ సృష్టించి తమ రాజకీయ లక్ష్యం నెరవేర్చుకునేందుకు కుటిల ప్రయత్నాలు చేస్తోందని ఆయన విమర్శించారు. భారత రాజ్యాంగాన్ని రద్దుచేసి దాని స్థానంలో మనస్మృతిని రాజ్యాంగంగా తీసుకొచ్చేందుకు కుట్రలు చేస్తుందని ఆయన విమర్శించారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారతదేశాన్ని ఏకత్వ రాజ్యాంగ తయారు చేసే దానికోసం ప్రజలను కులం మతం ప్రాంతం పేరుతో విడదీస్తు విభజించు పాలించు అనే బ్రిటిష్ నినాదాన్ని అమలు చేస్తున్నారని అన్నారు. మరోవైపున దేశానికే తలమానికమైన ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్లకు కట్టబెట్టి దేశ సంపదను లూటీ చేస్తున్నారని విమర్శించారు. నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ఈ దేశ ప్రజల కన్నా అంబానీ ఆదానీలపైనే ప్రేమ ఎక్కువగా ఉందని ఆరోపించారు. నిరుద్యోగ యువతకు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానన్న హామీని తుంగలో తొక్కి కరోనా సమయంలో ఉన్న ఉద్యోగాలనే ఊడపీకారని ఆయన అన్నారు. అదానీ ఆస్తుల గురించి హిండెన్ బర్గ్ ఇచ్చిన నివేదిక గురించి ప్రధాని నరేంద్ర మోడీ ఎందుకు స్పందించడం లేదని ఆయన ప్రశ్నించారు.ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద తెలంగాణకు ఒక్క ఇల్లు కూడా కేటాయించలేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో ఇస్తానన్న డబుల్ బెడ్ రూం పథకం కూడా సరిగా అమలు కాలేదని ఆరోపించారు. ఖాళీ స్థలం ఉన్న వారికి కేంద్ర ప్రభుత్వం పది లక్షలు,రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ,భారత్ రాజ్యాంగాన్ని రద్దుచేసి దాని స్థానంలో మనువాదాన్ని తీసుకొచ్చే కుట్రలు చేస్తుందని విమర్శించారు.

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతీనేని సుదర్శన్ మాట్లాడుతూ, కేంద్ర బీజేపీ ప్రభుత్వం అవినీతి పరులకు అరాచక శక్తులకు అండగా ఉంటుందని అన్నారు. దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతూ పెదలపై భారాలు మోపుతుందనీ విమర్శించారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు నిరసిస్తూ ఈ దేశ ప్రజాస్వామ్యాన్ని కాపాడడం కోసం సిపిఎం తన వంతు కర్తవ్యంగా జన చైతన్య యాత్ర నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్, జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు,ఏజే రమేష్, కే పుల్లయ్య,యం బి నర్సారెడ్డి, బ్రహ్మచారి,జిల్లా కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ,కొండపల్లి శ్రీదర్, రేపాకుల శ్రీనివాస్ దొడ్డా రవికుమార్, నభి,భూక్యా రమేష్,యు నాగేశ్వరరావు, కొండబోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ను తక్షణమే తొలగించాలి

### అర్పీఐ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నకిరికంటి సంజీవరావు

**ఖమ్మం, మార్చి 21(మనం న్యూస్) :** ప్రభుత్వం ఉద్యోగం కోసం నిరంతరం కృషి చేస్తున్న నిరుద్యోగులను పేపర్ లీక్ వలన ఇబ్బందిపడుతున్నారని దీనికి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్లక్ష్యానికి కారణమని స్థానిక ఖమ్మం జిల్లాలోని పూలే ప్రాంగణం వద్ద రిపబ్లికన్ అఫ్ ఇండియా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నకిరికంటి సంజీవరావు ఆధ్యర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు . తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ను తక్షణమే ప్రభుత్వం తొలగించాలని మరియు ఈ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ తెలంగాణ ఐటి శాఖ మంత్రి కేటీఆర్ తక్షణమే పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు . నిరుద్యోగుల సమస్యలపై దశల వారిగా ఉద్యమిస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు భానోత్ బద్రు నాయక్ , మహాజన విద్యార్థి రాష్ట్ర అధ్యక్షులు నకిరీకంటి సురేష్ , విద్యార్థి సంఘం నాయకులు బాలకోటి , సాయి , గణేష్ , రాజేష్ , సైదులు , శివాజీ , మురళి , రాంబాబు ,రమ్య , ఉపెంద్రమ్మ , సామాజిక ఉద్యమ కార్యకర్త షేక్ రహమాన్ , వీరన్న నాయక్ , రామారావు , సగుర్తి వేంకటేశ్వర్లు , బండిరవి పాల్గొన్నారు .

## రాష్ట్ర ప్రజలకు ఉగాది

(మొదటి పేజీ తరువాయి)

ప్రగతి సాదించనుందని అని మంత్రి పేర్కొన్నారు. సీతారామ ప్రాజెక్ట్ ద్వారా పంటలను సస్యశ్యామలం చేసి, సీతమ్మ సాగర్ కు సంబందించిన అనకట్టకి వడి వడిగా అడుగులు పడుతున్నాయని, నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని వివరించారు. తద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలను పారించుకునే అధ్బుత అవకాశం లభిస్తుందన్నారు. ఖమ్మం నలువైపులా అభివృద్ధి జరుగుతుందని, రాబోయే రోజుల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ప్రతి నియోజకవర్గంకు 3వేల మందికి ఒక్కొక్కరికి రూ.3 లక్షలు చొప్పున ప్రభుత్వం ద్వారా సొంత జాగాలో ఇళ్ళు కట్టుకోడానికి నిధులు అందిస్తామన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 10 నియోజకవర్గాల్లో మొత్తం 30వేల మందికి లబ్ధి జరుగుతాదని అన్నారు. అనతికాలంలోనే అన్ని రంగాలను పటిష్టపరుచుకున్నామని, శోభకృత నామ సంవత్సరంలో తెలంగాణ మరింత గొప్పగా అభివృద్ధి సాదించనున్నది అని మంత్రి పువ్వాడ అన్నారు. అభివృద్ధిలో దేశానికి తెలంగాణ రోల్ మోడల్ గా మారింది అని తెలిపారు.

## కొత్త ఆశలతో ఉగాదికి స్వాగతం

**(మొదటి పేజీ తరువాయి)** కొత్త సంవత్సరం ఆరంభంగా భావిస్తారని నామ పేర్కొన్నారు. వసంత మాసంలో వచ్చే ఈ పండుగకు ప్రకృతికి ఎంతో అవినాభావ సంబంధం ఉంటుందన్నారు. ప్రకృతితో సమ్మిళితమైన పండుగ కాబట్టే ఆ రోజు ఉగాది పచ్చడిని ఆస్వాదిస్తూ అందరూ పండుగ జరుపుకుంటారని అన్నారు. వేప పువ్వులు, మామిడికాయలు, బెల్లం,కొబ్బరి,అరటి,పండ్లు, ఉప్పు, కారం ఇలా ఆరు రుచులు తెలిసేలా షడ్రుచుల సంగమంగా ఉగాది పచ్చడి తయారు చేసి, పండుగను జరుపుకుంటారని అన్నారు. రైతులు కొత్త పంటలు ఇంటికి రావడంతో ఎంతో ఆనందంతో కొత్త జీవితానికి నాందిగా ఉగాదిని కన్నుల పండుగగా జరుపుకుంటారని అన్నారు. తెలుగు వారి లోగిళ్లలో పంచాంగ శ్రవణం ఘనంగా నిర్వహిస్తుంటారని నామ చెప్పారు.




## రెజొనెన్స్‌లో ఘనంగా ఉగాది వేడుకలు

**ఖమ్మం టౌన్, మార్చి 21 (మనం న్యూస్) :** నగరంలోని స్థా ని క శ్రీనగర్ కాలనీలో గల రెజొనెన్స్ స్కూల్‌లో తెలుగు సంవత్సరాది (ఉగాది) వేడుకలను ఘనంగా నిర్వహించారు. రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్‌లో తెలుగు వారికి అత్యంత ప్రీతిపాత్రమైన తెలుగు సంవత్సరాది ఐన ఉగాది పండుగను విద్యార్థులు నూతన వస్త్రాలు ధరించి, మామిడి తోరణాలు తరగతి గదులకు అలంకరించి, నవ వసంతానికి స్వాగతం పలికి, షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడిని తమ స్నేహితులకు, ఉపాధ్యాయులకు పంచుతూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కొంతమంది చిన్నారులు పంచాంగ శ్రవణం చేశారు. ఈ కార్యక్రమములో స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు మాట్లాడుతూ ఉగాదిలో 'ఉగ' అనగా నక్షత్ర గమనం అని, 'ఆది' అనగా మొదలు అనగా ప్రపంచం జన్మ ఆయుష్షులకు మొదటిరోజు కనుక 'ఉగాది' అయినది. ఇది తెలుగు వారి మొదటి పండుగ అన్నారు. తెలుగు సంవత్సరం ఈరోజు నుంచే ప్రారంభమవుతుందన్నారు. చైత్ర శుద్ధపాడ్యమి నాడు వచ్చే ఈ పర్వదినానికి ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమములో డైరెక్టర్ కొండా కృష్ణవేణి పాల్గొని, ప్రతి విద్యార్థికి తమ జీవితంలో జయాపజయాలు, కష్టసుఖాలు, మంచి చెడులు ఉగాది పచ్చడిలోని ఆరు రుచుల సమ్మేళనం వలే ఉంటాయని పండుగ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు యం.ప్రసన్నరావు , ఉపాధ్యాయులు, ఉపాధ్యేయేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




## రెజొనెన్స్ ఇన్‌ఫోలో ఘనంగా ఉగాది వేడుకలు

**ఖమ్మం టౌన్, మార్చి 21 (మనం న్యూస్) :** తెలుగు వారికి అత్యంత ప్రీతిపాత్రమైన పండుగ ఉగాది. ఈ వేడుకను నగరంలోని వి.డి.ఓస్. కాలనీ రెజొనెన్స్ ఇన్‌ఫో స్కూల్ చిన్నారులు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. చిన్నారులు నూతన వస్త్రాలు ధరించి, మామిడి తోరణాలు తరగతి గదులకు అలంకరించి, నవ వసంతానికి స్వాగతం పలికారు. షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడిని తమ తోటి స్నేహితులకు పంచారు. కొందరు చిన్నారులు వారి ముద్దు, ముద్దు మాటలతో కవితలు చదివి వినిపించారు. మరికొందరు చిన్నారులు మాదిరి పంచాంగ శ్రవణం చేశారు. వికసించిన చిన్నారుల నవ్వులన్నీ కలిపి పాఠశాలలో వసంత ఋతువు నాట్యమాడినట్లుగా కనువించి చేసింది. ఈ ఉగాది మన జీవితాలలో నూతన వెలుగులు నింపి విజయాలు సిద్ధింపచేయాలని డైరెక్టర్ ఆర్.వి. నాగేంద్రకుమార్ విద్యార్థులకు సందేశమిచ్చారు. భారతదేశ సంస్క ృతీ, సంప్రదాయాలు మరియు పండుగల పట్ల విద్యార్థులు అంకితభావం, గౌరవం కలిగి వుండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ నీలిమ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి తమ జీవితంలో జయాపజయాలు, కష్ట సుఖాలు, మంచి చెడులు ఉగాది పచ్చడిలోని ఆరు రుచుల సమ్మేళనం వలే ఉంటాయని తెలిపారు. డైరెక్టర్ కె. శ్రీధర్‌రావు విద్యార్థులకు ఉగాది శుభాకాంక్షలు అందించారు. ఉగాది వేడుక పట్ల తమ చిన్నారులకు అవగాహన కలిగించుటకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. వేడుకలో ప్రిన్సిపల్స్ ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.




## సర్వజ్ఞలో ఘనంగా ఉగాది వేడుకలు

**ఖమ్మం, మార్చి 21 (మనం న్యూస్) :** నగరంలోని వి.డి.ఓస్ కాలనీ, సర్వజ్ఞ పాఠశాలలో ఉగాది వేడుకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో చిన్నారులు సంప్రదాయ వస్త్రాలతో పాల్గొని తమ పాఠశాల ప్రాంగణాని పసుపు, కుంకుమ, పూలు, మమిడి తోరణాలతో అలకరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ చిన్ని చిన్న పలుకులతో నక్షత్రాలు, రాశులు, పంచాగశ్రవాణాన్ని చదివి వినిపించారు. షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడిని దేవునికి నివేదించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరక్టర్ ఆర్.వి.నాగేంద్రకుమార్ మాట్లాడుతూ ఉగాదిని ప్రపంచ వ్యాప్తంగా తెలుగు ప్రజలు నూతన సంవత్సరంగా జరుపుకుంటారని, ఉగాది అంటే యుగానికి ఆది అని ఉగాదిని యుగాది అని కూడా అంటారని తెలిపారు. ఆరు రుచులతో చేసే ఉగాది పచ్చడి దివ్య ఔషధమని వేపపువ్వు, చింతపండు గుజ్జు, కొత్త బెల్లం, కొబ్బరి, మామిడి ముక్కలు, చెరుకు రసం, అరటి పళ్ళు, ఉప్పుకారంతో తయారయే ఉగాది పచ్చడి శారీరక దోషాలకు దివ్య ఔషధంగా పనిచేస్తుందన్నారు. కాలగమనంలో ఎన్ని మార్పులు వచ్చినా, జీవితం ఎంత బిజీ అయినా ఈ అచ్చతెలుగు పండుగ దూరం కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది. ఎంతైనా సంవత్సరారంభంలో అమ్మచేతి ఉగాది పచ్చడి అమృతతుల్యమే అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఆర్.వి.నాగేంద్రకువమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పరిపాలన, భోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షుడి పుట్టినరోజు వేడుకలు



**కారేపల్లి, మార్చి 21 (మనం న్యూస్) :** బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్ పుట్టిన రోజు వేడుకలు మంగళవారం మండల పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ నాయకులు, కార్యర్తలు కేక్‌కట్ చేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. పలువురు కార్యకర్తలు, అభిమానులు గజమాలతొ ఉమాశంకర్‌ను సన్మానించారు. ఈసందర్భంగా ఉమాశంకర్ మాట్లాడుతూ తనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య నివాసంలో కేక్ కట్ చేసి ఐలయ్య దంపతుల ఆశీర్వాదాన్ని తీసుకున్నారు. భవిష్యత్తులొ ఉన్నత శిఖరాలు ఎదగాలని ఐలయ్య దంపతులు అకాంక్షించారు. ఈ కార్యక్రమంలొ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్, మండల మహిళా అధ్యక్షురాలు బాణోత్ పద్మావతి, వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాస్‌రావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాస్‌రావు, వైస్ చైర్మన్ ధారావత్ మంగిలాల్, సర్పంచ్‌లు భూక్యా రంగారావు, బాణోత్ కుమార్, ఇస్లావత్ సుజాతాబన్సీలాల్, అజ్మీరా నాగేశ్వరరావు, మొగిలి ఆదినారాయణ, కురసం సత్యనారాయణ, బిసి, యూత్ సెల్ అధ్యక్షుడు పిల్లి వెంకటేశ్వర్లు, ఎర్రబెల్లి రఘు, సొసైటీ డైరెక్టర్లు మర్సకట్ల రోశయ్య, డేగల ఉపేందర్, ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాంకుడోత్ నరేష్, నాయకులు ముత్యాల సత్యనారాయణ, తోటకూరి పిచ్చయ్య, బత్తుల శ్రీనివాస్‌రావు, అజ్మీరా వీరన్న, శివరాత్రి అచ్చయ్య, అడపా పుల్లారావు, నర్సయ్య, షాధీఖానా చైర్మన్ షేక్ షఫీ, బాణోత్ కోటి, బాణోత్ వీరన్న, గుగులోత్ హరు, భూక్యా రాంకిశోర్, జూపల్లి రాము, చెవుల చందు, ఆదెర్ల రామారావు, తొగరు శ్రీను, సుక్రు, శంషుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు



**ఖమ్మం, మార్చి 21 (మనం బ్యూరో) :** జిల్లా ప్రజలందరికీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ తెలుగు సంవత్సరాది ఉగాది శభాకాంక్షలు తెలిపారు.ఈ మేరకు మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుండి ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. ప్రతి ఒక్కరూ ఈ కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకుని సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో పదికాలాలపాటు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ ఏడాది అంతా అందరి ఇండ్లల్లో సిరినవ్వులు పూయాలని కోరారు.

## విద్యుత్ తీగలు మాయం అధికారుల పనే

- ప్రాథమిక విచారణలో తేలిందన్న రైతులు
- పోలీసులకు ఫిర్యాదు చేయనున్న రైతులు
- తీగ మాయంపై విచారణ చేస్తాం : ఏఈ రామకృష్ణ

**కారేపల్లి రూరల్, మార్చి 21 (మనం న్యూస్) :** విద్యుత్ తీగలు మాయమైన సంఘటనలొ కంచె చేను మేసిందనట్లు సమాచారం. మంగళవారం విద్యుత్ స్థంభం ఉంది.. తీగలు ఎక్కడ..? అనే శీర్శికన మనం దినపత్రికలొ కథనం వెలువడింది. ఈ మేరకు మాణిక్యారం గ్రామాలకు చెందిన రైతులు ప్రాథమికంగా విచారణ చేయగా ఆయా ప్రాంత పరిధిలొ పనిచేసే సిబ్బందే ఈ విద్యుత్ తీగలు మాయం చేయడంలొ ప్రధానపాత్ర వహించనట్లు రైతులు గుర్తించారు. ఈ విషయమై చీమలపాడు ఫీడర్ విద్యుత్ అధికారి రామకృష్ణకు రైతులు మొరపెట్టుకోగా, తనకు ఫిర్యాదు చేస్తే కారేపల్లి పోలీస్ స్టేషన్‌లొ తాను సైతం ఫిర్యాదు చేస్తామని తెలిపినట్లు రైతులు పేర్కొన్నారు. ఈ విషయమై ఏఈ రామకృష్ణను వివరణ కోరగా అక్కడ తీగలు లేని మాట వాస్తవమేనని, బాధ్యులు ఎవరో పూర్తిగా తెలియదని, రైతులు చెపుతున్న సమాచారంతొ కారేపల్లి పోలీస్ స్టేషన్‌లొ ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. కాగా ఎంపిటిసి శివరాత్రి పార్వతి మాట్లాడుతూ రైతులతొ స్టేషన్‌లొ ఫిర్యాదు చేస్తామని, అధికారులు స్పందించి తీగలు ఏర్పాటు చేయకపోతే, జిల్లా అధికారుల దృష్టికి తీసుకుని వస్తానని తెలిపారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్ లు పంపిణీ

### పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి ఒక వరం : ఎంఎల్ఏ మెచ్చా



**అశ్వారావుపేట, మార్చి 21(మనం న్యూస్) :** అశ్వారావుపేట గిరిజన భవన్ లో 95 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎంఎల్ఏ మెచ్చా నాగేశ్వరరావు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమమే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమని, పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి ఒక వరం అని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇలాంటి పథకం లేదని.. మన తెలంగాణ నీ ఆదర్శంగా తీసుకొని ఇతర రాష్ట్రాలలో కూడా ఇప్పుడిప్పుడే అమలు చేస్తున్నారని అన్నారు. అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామ్ మూర్తి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బండి పుల్లారావు, కార్యదర్శి వెంకన్న బాబు,వైస్ ఎంపిపి పసుపులేటి ఫణీంద్ర, సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు, మల్లాయిగూడెం సర్పంచ్ నారం రాజశేఖర్, వేదాంతపురం సర్పంచ్ ప్రసాద్, ఉట్లపల్లి.సర్పంచ్ జ్యోత్స్న భాయ్, ఎంపీటీసీ లు అనసూర్య, భారతి, తిరుమల, మోహన్ రెడ్డి,టౌన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ, బాజరయ్య, చిప్పనపల్లి శ్రీను, మండల నాయకులు తాడేపల్లి రవి ప్రకాష్, నార్లాపాటీ రాములు, అవుల చిన్ని, చిప్పన పల్లి,శ్రీను, మొటూరు.మోహన్,గంధం వేంకటేశ్వర రావు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల కలను నెరవేర్చిన తనయ

## మెడికల్ పీజి నీట్‌లో 204 ఆలిండియా ర్యాంక్

## సాయి వినీలను సన్మానించిన పలువురు

**దమ్మపేట, మార్చి 21(మనం న్యూస్) :** దమ్మపేట మండలం మల్కారం గ్రామానికి చెందిన లక్కదాసు సాయి వినీల మెడికల్ పీజీ నీట్‌లో 20 4 ఆల్ ఇండియా ర్యాంకు సాధించింది. డాక్టర్ కావాలన్న కల బైపీసీ చదివిన వారిలో చాలామందికి ఉంటుంది. ఆ అవకాశం కొంతమందికి మాత్రమే వస్తుంది. ఈ రోజుల్లో ఎంబిబిఎస్ సీటు కొట్టడం అంత ఈజీ కాదు. చాలా కష్టపడి చదివితేనే ఆ





సీటు వస్తుంది. చదువు పైన శ్రద్ధ, సీటు కొట్టాలనే గోల్ పైన ఫోకస్ చేస్తూ 24 గంటల్లో 18 గంటల పుస్తకాలపై ధ్యాస ఉంచితే తప్ప డాక్టర్ అవడం చాలా కష్టం. డాక్టర్ అవ్వాలి అంటే చదువుతోపాటు తల్లిదండ్రుల కృషి కూడా ఉంటేనే దానిని సాధించటం సాధ్యం కాదు. అలాంటిది మెడికల్ పీజీ సీట్లో లక్షలాదిమంది పాల్గొనగా అందులో 204 ర్యాంక్ ని సాధించడం చాలా గొప్ప విషయం అని పలువురు ప్రశంసిస్తున్నారు. పువ్వు పుట్టగానే పరిమళిస్తోంది అన్న చందంగా టెన్త్ క్లాస్ లో మండల ఫస్ట్ ర్యాంకు సాధించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అవార్డును అందుకుంది. తదనంతరం ఇంటర్మీడియట్ పూర్తి చేసి ఎంబిబిఎస్ డాక్టర్ రంగరాయ మెడికల్ కాలేజీలో పూర్తిచేసి ఈ పీజీ సీటును కష్టపడి చదివి తనదైన శైలిలో ర్యాంకు సాధించింది. దమ్మపేట మండలానికి పేరు తెచ్చిన లక్కదాస్ వినీలను ఘనంగా ంగళవారం సన్మానించారు. ఈ కార్యక్రమం సందర్భంగా డాక్టర్ వినీల మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్య సేవ అందించాలన్న తపనతో సీటు సాధించానని తప్పనిసరిగా





పేద ప్రజలకు తక్కువ ఖర్చుతో వైద్యం సేవ చేస్తానని అనానరు. తల్లిదండ్రులు ఇచ్చిన ప్రోత్సాహంతోనే నాకు ఇది సాధ్యమైందని పేర్కొంది. వినీల తండ్రి లక్కదాసు పల్లయ్య మాట్లాడుతూ తన కూతురుకు మెడికల్ పీజీ సీటు రావటం చాలా ఆనందం కలిగించిందని పిల్లల చదువుల విషయంలో నాకన్నా తల్లి ప్రోత్సాహం వల్లే నా పిల్లలు ఎంత బాగా చదివారని ఆయన తెలియజేశారు.

ఈ కార్యక్రమానంతరం మండల పశువైద్యాధికారి మన్యం రమేష్ బాబు మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కేవీ సత్యనారాయణ ఆధ్వర్యంలో వినీలకు ఘన సన్మానం నిర్వహించారు. రానున్న రోజుల్లో మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలని వారు దీవించారు. ఈ కార్యక్రమంలో మల్కారం గ్రామ పెద్దలు మోటర్ ప్రసాద్ నాయుడు, రెడ్డి, పాత్రికేయ మిత్రులు గట్ల శ్రీనివాసరావు, తోట మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత 'శ్రీరామ నవమి' వేడుకలకు సహకరించండి

### – జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భద్రాద్రి దేవస్థానం ఈఓకి వినతి

**భద్రాచలం, మార్చి 21 (మనం న్యూస్ ) :** భద్రాచలం లో ఈ నెల 30 వ తేదీ న జరిగే శ్రీరామ నవమి,31 వ తేది న నిర్వహించే మహా సామ్రాజ్య పట్టాభిషేకం వేడుకలను ప్లాస్టిక్ రహితంగా జరిపించాలని కోరారు జే.డీ(జాయిన్ ఫర్ డేవలెప్మెంట్) ఫౌండేషన్ వారు, ఈ మేరకు భద్రాచలం దేవస్థానం ఈఓ ఎల్. రమాదేవి ని కలిసిన జేడీ ఫౌండేషన్ సభ్యులు ఈఓ కి వినతి పత్రాన్ని అందించారు, ఈ సందర్భంగా జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2018 సెప్టెంబర్ నుండి భద్రాచలం పట్టణము నందు, ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఇతర స్వచ్ఛంద సంస్థలు సహకారంతో సింగల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం కోసం చేసిన కృషి ని వివరించారు. ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ తప్పనిసరిగా దేవస్థానం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం ఉద్దేశించి జేడీ ఫౌండేషన్ కన్వీనర్ మురళీమోహన్ కుమార్ తెలుపుతూ,ప్లాస్టిక్ నిషేధం కోసం దేవస్థానం కి, ప్రభుత్వం కి జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలోపూర్తి స్థాయి లో సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేయుటకు సంతోసిస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేడీ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ హన్సి, సభ్యులు కడాలి నాగరాజు, యూసుఫ్ మియా, బేబీ హర్షిణి, శర్వాణి లు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే మెచ్చాను కలిసిన ఉపాధిహామీ కాంట్రాక్ట్ ఉద్యోగులు

**దమ్మపేట, మార్చి 21 (మనం న్యూస్) :** అశ్వారావుపేట నియోజక వర్గానికి చెందిన ఉపాధి హామీ కాంట్రాక్ట్ ఉద్యోగులు ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. సెర్ప్ ఉపాధి హామీ పదకములో 17 సంవత్సరాలుగా పని చేస్తున్న 3874 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులకు పే స్కేల్ ఇచ్చి , ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ వినతి పత్రము అందజేసినారు. ఈ విషయముపై స్పందించిన ఎమ్మెల్యే ముఖ్య మంత్రి కేసీఆర్ దృష్టికి సమస్యను తీసుకెళ్ళి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా ఉపాధి హామీ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి. సుధాకర్‌రావు కోశాధికారి జి.డి.ఆర్. పట్నాయిక్, టీఏ యూనియన్ కోశాధికారి పి. రాఘవరావు , దమ్మపేట , ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ , అశ్వారావుపేట మండలాల ఏపీఓలు, ఈసీలు, టీఏలు , కంప్యుటర్ ఆపరేటర్, అకౌంట్ అసిస్టెంట్ లు హాజరు అయినారు.



# అక్రమంగా నిల్వ ఉంచిన కలప పట్టివేత

**తల్లాడ, మార్చి 21 (మనం న్యూస్):** తల్లాడ మండల పరిధిలో బాలపేట పంచాయతీలు అక్రమంగా నిల్వ ఉంచిన 31 ఎగిసే దిమ్మెలను సోమవారం రాత్రి ఫారెస్ట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు వివరాల్లోకి వెళితే వేరే ప్రాంతాల నుండి అక్రమంగా ఎగిసే దిమ్మెలను బాలపేట దళితవాడలో వరిగడ్డి వము దగ్గర నిల్వ ఉంచగా ఫారెస్ట్ అధికారులకు అందిన విశ్వసనీయ సమాచారం ప్రకారం తల్లాడ ఫారెస్ట్ రేంజర్ అరవింద్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాసరావు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు వెంకటేశ్వర్లు శ్రీనివాసరావు, లోకనాథం స్ట్రైకింగ్ ఫోర్సు సిబ్బంది అక్రమంగా నిల్వ ఉన్న కలప కనిపించడంతో స్వాధీనం చేసుకొని తల్లాడ ఫారెస్ట్ రేంజ్ కార్యాలయానికి తరలించారు సోమవారం సంఘటనా స్థలానికి ఖమ్మం జిల్లా డీఎఫ్ఓ సిద్ధార్థ విక్రమ్ సింగ్ ఎఫ్ డి ఓ మంజుల పట్టుకున్న ఎగిసే దిమ్మెలను కొలతలు వేసి నిర్ధారించారు సుమారుగా రెండు లక్షల రూపాయల వరకు ఖరీదు ఉంటుందని అంచనాకొచ్చారు అక్రమంగా కలప రవాణా చేసిన దుండగుల ఆచూకీ తెలిసిన వెంటనే చర్యలు చేపడతామని



తెలిపారు గత రెండు సంవత్సరాల నుండి ఫారెస్ట్ అధికారులు తల్లాడ మండలంలో ఇంత భారీ ఎత్తున అక్రమ కలప ఎక్కడ పట్టుకోలేదు ఈ సంఘటన గురించి మండలంలో ప్రజలు చర్చించుకుంటున్నారు తెలంగాణ ప్రభుత్వం అడవుల సంరక్షణ కోసం ఎంతో పకడ్బందీగా అధికారులను నియమించిన గాని ఇలా అక్రమంగా కలప రవాణా అవుతూనే ఉంది దీనికి అడ్డుకట్ట ఏసీది ఎవరు అని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

### – ఆడపడుచులకు అండగా కేసీఆర్ ప్రభుత్వం : ఎంపిపి గుమ్మడి గాంధీ

**పినపాక, మార్చి 21 (మనం న్యూస్) :** మండలంలోని పలువురు కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు,ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు చెక్కులను ఎంపిపి గుమ్మడి గాంధీ, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పగడాల సతిష్ రెడ్డి మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని జనంపేట రైతువేదిక లో మండల వ్యాప్తంగా 24 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు, వెంకటరావు పేట, దుగినేపల్లి,గోపాలరావు పేట గ్రామాలకు చెందిన ముగ్గురు బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేయడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో పేద మధ్య తరగతి ప్రజల కోసం,రైతులకు, విద్యార్థులకు,మహిళలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెటీ పారదర్శకంగా అమలు చేయడం జరుగుతుంది అని అన్నారు.పేదింటి ఆడపిల్లల తల్లితండ్రులకు వారి ఆడబిడ్డల వివాహం భారం కాకుడదాని ప్రభుత్వం ఆడపడుచుల వివాహానంతరం తల్లిదండ్రులు లక్ష నుటపదహారు రూపాయలను కానుకగా ఇచ్చి ఆర్థిక సహాయం చేస్తుందని వారు అన్నారు.అదేవిధంగా ఆడపిల్లలు చదువు కోసం ప్రత్యేకంగా గురుకులలు ఏర్పాటు చేసి ఉచితంగా నాణ్యమైన విద్య వసతి సౌకర్యాలు కల్పించడం జరుగుతుంది అని అన్నారు.తెలంగాణ



రాష్ట్ర ప్రభుత్వం ఆడపడుచులకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని వారి రక్షణ కోసం షి టీంలను మహిళ స్టేషన్ లను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.కార్యక్రమంలో ఆత్మ కమిటీ చెర్మన్ పోనుగోటి భద్రయ్య,ప్రాధమిక సహకార సంఘం అధ్యక్ష ఉపాధ్యక్షులు రవిశేఖర్ వర్మ,బత్తుల వెంకటరెడ్డి,డైరక్టలు పోనుగోటి కమేశ్వరావు, కటకం గణేష్, రైతుసమన్వయ సమితి మండల అధ్యక్షుడు దొడ్డ శ్రీనివాసరెడ్డి,స్థానిక సర్పంచ్ లు గోగ్గాల నాగేశ్వరరావు,బడిషా మహేష్,తోలెం కళ్యాణి,ఎంపీటీసీలు పొలిశెట్టి హరీష్, చింతపంటి సత్యం పార్టీ సీనియర్ నాయకులు భవాని శంకర్, మాజీ వైస్ ఎంపీపీ దాట్ల వాసుబాబు, బుల్లిబాబు, బుస్సీ శ్రీనివాసరావు, సోషల్ మీడియా ఇంచార్జ్ గాండ్ల అశోక్,రెవిన్యూ ఇన్సెపెక్టర్ బాలకృష్ణ పాల్గొన్నారు.

మనం



## వంగవీడు గ్రామ ఎస్టీ సెల్ కమిటీ సభ్యుల నియామకం



**మధిర, మార్చి 21 (మనం న్యూస్):** మండలంలోని వంగవీడు గ్రామంలో మధిర మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు బాణావత్ వెంకట్ రమణ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఐలూరి సత్యనారాయణ రెడ్డి, అధ్యక్షతన గ్రామ ఎస్టీ సెల్ నూతన కమిటీని నియమించారు. ఈ సందర్భంగా బాణావత్ వెంకటరమణా నాయక్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో మధిర నియోజకవర్గ శాసనసభ్యులు, శాసనసభాపక్ష నేత మల్లు భట్టి విక్రమార్క అడుగుజాడలలో కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి అధికారంలో తీసుకురావటమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. కొత్తగా నియమితులైన సభ్యులు భూక్య గోరియా నాయక్, భూక్య నంద నాయక్, భూక్య సక్రు నాయక్, భూక్య సైదా నాయక్, భూక్య రవి నాయక్ రాంబాబు, ధరావత్ గోపి నాయక్, బాణావత్ సాచ్చ నాయక్, బాణావత్ శీను, ధరావత్ బదియా, ధరావత్ రాము నాయక్, భూక్య జగన్ నాయక్, భూక్య విజయ నాయక్, భూక్య ధర్మానాయక్, ధరావత్ సింగ్ల నాయక్, ధరావత్ కోట నాయకులు వారి కొత్తగా గ్రామ కాంగ్రెస్ ఎస్టి సెల్ కమిటీని నియమించడం జరిగింది.

## అబ్బుగూడెంలో కంటివెలుగు శిబిరం

### – మండల వైద్యాధికారి తన్మయి



**అన్నపురెడ్డిపల్లి, మార్చి 21 (మనం న్యూస్) :** మండల పరిధిలోని అబ్బుగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో మండల వైద్యధికారి తన్మయి అధ్యక్షతన మంగళవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ కూరం ప్రమీల ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి తన్మయి మాట్లాడుతూ... గ్రామంలోని ప్రజలు కంటి సమస్యతో బాధపడుతున్న వారు కంటివెలుగు శిబిరానికి వచ్చి కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. పరీక్షలు చేసిన తర్వాత కంటి సమస్యలు ఉన్నవారికి అద్దాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వెంకటలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి గురునాథం, హెల్త్ సూపర్వైజర్ నాగేశ్వరరావు, ఎంహెచ్ఎల్పి హేమలత, ఏఎన్ఎం లక్ష్మి, జయలక్ష్మి ఆశా వర్కర్లు గ్రామస్తులు కొత్తూరు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## జన చైతన్య యాత్రను జయప్రదం చేయండి

### – సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండి రమేష్

**ఖమ్మం రూరల్, మార్చి 21 (మనం న్యూస్) :** బిజెపి,ఆర్ఎస్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న జన చైతన్య యాత్రను జయప్రదం చేయాలని సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్ అన్నారు.జన చైతన్య యాత్రను జయప్రదం చేయాలని కోరుతూ మండలంలోని తల్లంపాడు,ముత్తగూడెం,కాచిరాజు గూడెం,ఏదులాపురం,అరేంపుల గ్రామాల్లో మంగళవారం ప్రచారం నిర్వహించి,పోస్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఈ నెల 23 న యాత్ర మండలంలోని ఎం.వెంకటాయపాలెం గ్రామానికి,24 న తెల్దారుపల్లి గ్రామానికి సాయంత్రం 5 గంటలకు విచ్చేస్తుందని తెలిపారు.సాయంత్రం 5 గంటలకు జరిగే బహిరంగ సభలను జయప్రదం చేయాలని కోరారు.ఈ సందర్భంగా యాత్రను జయప్రదం చేయాలని కోరుతూ పోస్టర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నంద్ర ప్రసాద్,జిల్లా కమిటీ సభ్యులు ఉరడి సుదర్శన్ రెడ్డి,నాయకులు పి.మోహన్ రావు,యామిని ఉపేందర్,పల్లె శ్రీనివాసరావు,వట్టికోట నరేష్,కత్రం ఉపేందర్,వల్లూరి సీతారామి రెడ్డి,వెంకటయ్య, మౌలానా,సాధిక్,గుండె తిరపయ్య,పి.రవి కుమార్,లక్ష్మయ్య, చిర్రా లాలూ,గోపి,మునిగంటి ఉపేందర్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే మెచ్చాను సత్కరించిన దమ్మపేట గ్రామస్తులు

### – మా కల నెరవేర్చిన మీకే మా మద్దతు

### – దమ్మపేటకు రూ. 5 కోట్లతో సెంట్రల్ లైటింగ్, కోర్టు మంజూరు చేయడం సంతోషం



**దమ్మపేట, మార్చి 21 (మనం న్యూస్) :** అశ్వారావుపేట(నియోజకవర్గం), దమ్మపేట ప్రజల చిరకాల కోరికైన సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు 5కోట్లు నిధులు అలాగే కోర్టు మంజూరు చేయించిన అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావునీ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు దమ్మపేట సొసైటీ డైరెక్టర్ చిన్నశెట్టి సత్యనారాయణ, పందిటి వెంకటేశ్వర్లు, కొరుకొండ భాస్కరరావు, చిన్నశెట్టి అప్పారావు, గోపి, సత్యనారాయణ ,దేవయ్య, రాధా కృష్ణ మూర్తి తదితరులు కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు చొరవతో దమ్మపేటలో అనేక అభివృద్ధి పనులు జరిగాయని,అన్ని విధుల్లో సీసీ రోడ్లు అయ్యాయని.. ముఖ్యంగా ప్రజల చిరకాల కోరికైన సెంట్రల్ లైటింగ్ కి 5 కోట్లు నిధులు మరియు కోర్టు మంజూరు చేయించడం చాలా సంతోషంగా ఉందని..మాటలు తక్కువ పనులు ఎక్కువ చేసే ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు నీ ప్రజలు కోరుకుంటున్నారని... ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో అద్భుతంగా అభివృద్ధి జరుగుతుందని... రానున్న రోజుల్లో మళ్ళీ అద్భుతమైన మెజారిటీతో ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు గెలవనున్నారని అన్నారు.

## గాయపడిన వ్యక్తికి వైద్యం చేయించిన సూర్యనారాయణ దంపతులు



**దమ్మపేట, మార్చి 21 (మనం న్యూస్) :** మానవ సేవ మాధవ సేవ అంటూ నిత్యం ప్రజలకు తన వంతు సేవ సాటుతున్న ఉప సర్పంచ్ ఫీడ్ ద నీడ్ స్వచ్ఛంద సేవ సమితి చైర్మన్ భద్రాద్రి జిల్లా దిశ కమిటీ సభ్యులు గారపాటి సూర్యనారాయణ దంపతులు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం మందలపల్లి ప్రకాష్ నగర్ కాలనీలో చింతలచెరువు బాబు చిన్నారి ల పెద్ద కుమారుడు ప్రభు కుమార్ సుమారు 10 15 రోజుల క్రిందట బైక్ స్కిడ్ ఢై పడిపోయి ఎడమ కాలు విరిగి పోయి చూపించుకునే స్తోమత లేక ఇంటి దగ్గరే ఉండి ఇబ్బందులు పడుతున్న తల్లిదండ్రులకు మన గారపాటి సూర్యనారాయణ గారి దంపతులు చేసే సేవ కార్యక్రమాలు గురించి వారికి చెప్పినారు వెంటనే తల్లిదండ్రులు గారపాటి సూర్యనారాయణ గారి దంపతులకు విషయం చెప్పగానే సూర్యనారాయణ గారి దంపతులు వెంటనే స్పందించి ప్రభు కుమార్ కు సుమారు 70 నుంచి 80 వేల రూపాయలు ఖర్చుతో బాబుకు వైద్యం చేపించి ఆ తల్లిదండ్రులు పడుతున్న బాధను తగ్గించి వారికి మనోధైర్యం చెప్పి సాయం చేసిన ఘనత మన గారపాటి సూర్యనారాయణ గారి దంపతులదే అంతే కాకుండా నిన్న డిశ్చార్జి అయ్యి ఇంటికి వచ్చిన బాబును. మరల ఈరోజు ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు సహాయం చేసిన గారపాటి దంపతులకు ఆ కుటుంబం ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



## విశ్వబ్రాహ్మణుల సమస్యలు పరిష్కరించాలి

### – సంఘం మండల అధ్యక్షులు సింహాద్రి శ్రీనివాస్

**పినపాక, మార్చి 21 (మనం న్యూస్) :** విశ్వబ్రాహ్మణుల సమస్యలు పరిష్కరించాలని సంఘ మండల అధ్యక్షుడు సింహాద్రి శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం పినపాక మండలం జనంపేట లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంగళసూత్రాలు తయారీ హక్కుదారులుగా విశ్వబ్రాహ్మణ, స్వర్ణకారులకు వీలు కల్పిస్తూ చట్టం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. 2009లోని జీవో నంబరు 272ను రద్దు పరిచి, స్వర్ణకారులకు అనుకూలంగా సవరణలు చేయాలని డిమాండ్ చేశారు. విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ స్వయం ప్రతిపత్తి కలిగిన ఇండస్ట్రీస్ డిపార్టుమెంట్ అనుసంధానంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. రజకులకు, నాయీ బ్రాహ్మణులకు ఇస్తున్నట్టు వంటి రూ.10వేలు ప్రోత్సాహం నాయీబ్రాహ్మణలకు వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. విశ్వకర్మజయంతి సెప్టెంబరు 17న ప్రభుత్వ సెలవు దినంగాని లేదా ఆప్షన్ హాలీ డేగా ప్రకటించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం కార్యదర్శి అజయ్, ట్రెజరర్ సుబ్బారావు, గౌరవ అధ్యక్షులు బసవచారి, బ్రహ్మం, నరసింహ చారి, సురేష్,హన్ను, సూరిబాబు, రామచంద్రు, రవి, పాల్గొన్నారు.



## గ్రంథాలయానికి స్టడీ కుర్చీలు వితరణ

**ఖమ్మం, మార్చి 21(మనం న్యూస్) :** ఖమ్మం నగరంలో చర్చికాంపౌండ్ నగర పాలక సంస్థ మహాత్మ గాంధీ పార్క్ గ్రంధాలయానికి 25వ డివిజన్ మున్సి పాలిటీ కార్పొరేషన్ నుండి 30 స్టడీ కుర్చీలు, 20 వేల రూపాయలు విలువచేసే ఎగ్జామ్ కాంపిటీషన్ బుక్స్ లను మేయర్ పూనకోల్లు నీరజ , మున్సిపాలిటీ కమిషనర్ ఆదర్శ సురభి అందచేశారు. స్థానిక 25వ కార్పోరేటర్ గోళ్ళ చంద్రకళ వెంకట్ సమీక్షంలో గ్రంథాలయానికి అందజేశారు. అనంతరం కాంపిటీషన్ ఎగ్జామ్స్ కు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులతో మాట్లాడి అడిగి మరికొన్ని సమస్యలను తెలుసుకున్నారు . వాటిని కూడా వీళ్లంతవరకు పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు . కేఎంసి కమిషనర్ ఆదర్శ సురభి బర్త్డే సందర్భంగా శాలువతో సత్కరించి విషెస్ తెలియజేశారు .



# నష్టపోయిన రైతులకు తక్షణమే పంట నష్టం చెల్లించాలి

## – రైతులకు ఫసల్ బీమా యోజన అమలు చేయాలి

## – బిజెపి ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు



**తల్లాడ, మార్చి 21 (మనం న్యూస్) :** గత నాలుగు రోజుల నుండి కురిసిన అకాల వర్షాల వల్ల మండలంలో పంటలు మొక్కజొన్న, మిరప, మామిడి, పెసర నష్టపోయినటువంటి తల్లాడ మండలంలోని రైతులతో స్థానిక తహసీల్దారు గారి వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించి అనంతరం నష్టపరిహారం కోరుతూ వినతి పత్రం ఇవ్వనైనది.భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా తల్లాడ మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు అధ్యక్షతన జరిగినటువంటి ఈ కార్యక్రమంలో నంబూరు రామలింగేశ్వర రావు పాల్గొని రైతులకు సంఘీభావం తెలియజేశారు వారుఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ అకాల వర్షాలు వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని భాజపా నాయకులు గ్రామ గ్రామాన రైతులను కలుస్తూ వారి నుండి నష్ట నివేదన తయారు చేస్తుందన్నారని, ఈ వేదికను రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు పంపిస్తామని తెలిపారు, రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు పంట నష్టం పై రైతులకు ఎలాంటి భరోసా ఇవ్వలేదని క్షేత్రస్థాయిలో కనీసం లెక్కింపు జరగలేదని తక్షణమే పంట నష్టాన్ని లెక్కించి రైతులకు ఎకరానికి 50 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నా మని అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు తీవ్రమైన అన్యాయం చేసిందని అన్నారు వ్యవసాయం వదిలేసే పరిస్థితిలో రైతు ఉన్నారని అన్నారు, రుణమాఫీ చేస్తానని గత నాలుగు సంవత్సరాల క్రితం ప్రకటించి ఇంతవరకు ఆ ఊసే ఎత్త లేదని దాని వలన రైతులకు బ్యాంకుల్లో ఉన్న అప్పు రెట్టింపు అయినాయని బ్యాంకులు రైతులపై పడి వాళ్ళ ఇండ్లను జప్తులు చేస్తూ తలుపులు తాళాలు వేస్తూ అరాచకాలు సృష్టిస్తు అప్పుల ను వసూలు చేస్తున్నారని అన్నారు తెలంగాణ ప్రభుత్వం రైతు వ్యతిరేకి ప్రభుత్వమని రైతుపై కష్ట కట్టినటువంటి ఏకైక ప్రభుత్వం ఇదేనని అన్నారు, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు,రాష్ట్రంలో ఫసల్ బీమా యోజనను ప్రవేశపెట్టినట్లయితే రైతులకు నేటి దుస్థితి దాపురించేది కాదని అన్నారు, ఫసల్ బీమా యోజనను తెలంగాణలో కూడా అమలు పరచాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుందని అన్నారు రైతులకు న్యాయం జరిగే వరకూ వారి తరపున భాజపా అండగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు నియోజకవర్గ కన్వీనర్ భాస్కర్ల వీరరాజు జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు జిల్లా ఐటీ కం సెల్ కన్వీనర్ నల్లమోతు నాని మండల ప్రధాన కార్యదర్శి గాదె కృష్ణారావు దళిత మోర్చా నాయకులు గొల్లమందల నరేష్ చిన్ని కృష్ణ వెంకట్ రైతులు మల్లేడి రామారావు మద్ది బోయిన పంపాద్రి దొడ్డ నరసింహారావు బొంతు శీను రాగం వీరభద్రం సుధా వెంకటేశ్వర్లు కాల్సాని నగేష్ రాయపాటి నరసింహారావు బీరెల్లి సామేలు గుడ్ల వెంకటి బెజవాడ నరసింహారావు మాగం నాగయ్య తోట పిచ్చయ్య బెజవాడ బాబు పడాల నరేష్ తోట బ్రహ్మం తోట వెంకయ్య సుంకర వేలాద్రి కాల్ సాని సైదులు గోవింద్ అప్పారావు పాల్గొన్నారు.

# మసీదుల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలి

## – మైనారిటీ జిల్లా అధ్య క్షులు ఎండీ యాకూబ్ పాషా

## –పవిత్ర రంజాన్ మాసం దృష్ట్యా అధికారులు, పాలకులు దృష్టిసారించాలి



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 21 (మనం ప్రతినిధి) :** ఈ నెల 23వ తేదీ నుండి ప్రారంభం కానున్న పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా జిల్లాలో గల మసీదులకు మౌళిక సదుపాయాలు కల్పించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఎండీ యాకూబ్ పాషా మంగళవారం మైనారిటీ సంక్షేమాధికారి సంజీవరావును కోరారు. జిల్లా వ్యాప్తంగా నాలుగు మున్సిపాలిటీ, 23 మండల పరిధిలో మొత్తం సుమారు 180 మసీదులున్నాయని, ఈ మాసంలో ప్రార్థనలకు , ఇఫ్తార్లకు, తారావీ, ప్రత్యేక ప్రార్థనలు చేయడానికి అధిక సంఖ్యలో ముస్లింలు పాల్గొంటారని, మసీదులకు మంచినీటి సదుపాయం, పారిశుధ్యం, వీధి దీపాలు ఏర్పాటు చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు. మండల పరిధిలోని, మున్సిపాలిటీ పరిధిలోని మసీదులకు ప్రతి రోజూ పారిశుధ్యం, విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతరం సరఫరా చేసే విధంగా మరియు మండలాల్లో గల మసీదులకు ఎంపీడీఓ ల ద్వార మున్సిపాలిటీ పరిధిలో గల మసీదులకు మున్సిపాలిటీ నిధులతో చిన్న చిన్న మరమత్తులు చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందించినట్లు యాకూబ్ పాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ హుస్సేన్ ఖాన్, అప్సర్ పాల్గొన్నారు.

**– ముస్లిం ఉద్యోగస్తులకు గంట వెసులుబాటు పట్ల హర్షం –**

పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని రాష్ట్రంలో గల ముస్లిం ఉద్యోగులకు పని దినాల్లో ఒక గంట పాటు వేసులుబాటును కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయటం పట్ల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ అధ్యక్షులు యండీ. యాకూబ్ పాషా సోమవారం నాడు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ వెసులుబాటు ఈ నెల 23వ తేదీ నుండి ఏప్రిల్ 23 తేదీ వరకు అమలు లో ఉంటుందని, ప్రభుత్వ రంగ , ఔట్సోర్సింగ్, బోర్డు ఉద్యోగులు, ఒప్పంద కార్మికులు, ఉపాధ్యాయులు సాయంత్రం 4 గంటలకు వెళ్ళవచ్చునని తెలిపారు. ఈ అవకాశాన్ని ముస్లిం ఉద్యోగస్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# నియోజకవర్గ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన సండ్ర



**సత్తుపల్లి టౌన్, మార్చి 21 (మనం న్యూస్):** తెలుగు నూతన సంవత్సరాది శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు నూతన సంవత్సరాన్ని ఆనందోత్సాహాలతో, సుఖసంతోషాల మధ్య అన్ని వర్గాల ప్రజలు జరుపుకోవాలన్నారు. ఉగాది పచ్చడిలాగే మీ జీవితం షడ్రుచుల సంగమంగా మారాలని కోరుతూతెలుగు వారి సంప్రదాయాలకు ప్రతిరూపమైన ఉగాది సందర్భంగా శ్రీ శోభకృత్ నా అంత శోభయమానంగ విరిజిల్లాలని ఆకాంక్షించారు.ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని, ఈ సంవత్సరం అన్నిరంగాల్లో పురోభివృద్ధిని సాధించాలని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందడం సంతృప్తినిచ్చిందన్నారు. రైతులు ఆనందంతో పాడి పంటలతో వర్ధిల్లాలన్నారు. ఈ శోభకృత్ సంవత్సరంలో అన్ని పాలద్రోలి అన్నింటా శుభం జరగాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. ఈ కొత్త సంవత్సర పర్వదినం అందరి కుటుంబాల్లో కొత్త వెలుగులు నింపాలని ఎమ్మెల్యే సండ్ర కోరుకున్నారు.

# పంట పొలాలను పరిశీలించిన ఎంపీపీ

## – నష్టపరిహారం అందేలా చూస్తానని హామీ



**తల్లాడ, మార్చి 21 (మనం న్యూస్):** తల్లాడ మండలంలో అన్నారుగూడెం పరిసర ప్రాంతాలలో ఇటీవల వర్షం కారణంగా దెబ్బతిన్న పంటలను ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు మంగళవారం సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు... పొలాలను పరిశీలించిన తర్వాత రైతులతో ఆయన మాట్లాడుతూ ఏ ఒక్క రైతు అధైర్య పడవద్దని మన శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య సహకారంతో ఉన్నత అధికారులతో మాట్లాడి పంట నష్టపరిహారం రైతులకు అందేలా చూస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఏవో తాజుద్దీన్,రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు దుగ్గిదేవర వెంకట్ లాల్ ఏఈఓ హసీనా, రామనజవరం,బాలపేట సర్పంచులు శీలం కోటిరెడ్డి, కోసూరి వెంకట నరసింహారావు,నాయకులు దొడ్డా చిన్న శ్రీనివాసరావు, బాలపేట మాజీ వార్డు మెంబర్ గొడ్ల వెంకటేశ్వర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# దేశానికే దిక్సూచి తెలంగాణ కంటి వెలుగు

## – మిట్టపల్లిలో కంటి వెలుగును ప్రారంభించిన ఎంపీపీ



**తల్లాడ, మార్చి 21 (మనం న్యూస్):** తెలంగాణలో అమలవు తున్న కంటి వెలుగు కార్యక్రమం దేశానికి ఆదర్శంగా నిలిచిందని ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు అన్నారు మంగళవార మిట్టపల్లి గ్రామంలో జిల్లా వైద్య విధాన పరిషత్ ఆదేశాల మేరకు మండలంలో పలు గ్రామాల్లో కంటి వెలుగు కార్యక్రమం విడతల వారిగా చేపట్టారు మంగళవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టారు...ఈ కార్యక్రమానికి ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న కంటి వెలుగు కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలిచింది తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు నేడు అన్నిరాష్ట్రాలుఅవలంబించాలన్న ఆలోచనలో పడ్డాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మాగంటి కృష్ణయ్య,ఎంపీడీవో రవీంద్రారెడ్డి,ప్రభుత్వ వైద్యాధికారి రత్న మనోహర్, ఎంపీటీ కొండపల్లి శ్రీదేవి, ఎంపీటీసీ కోపెల కనకయ్య, నాయకులు తూము వీరభద్ర రావు,పంచాయతీ సెక్రెటరీ ఏఎన్ఎంలు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు...

# నూతనకల్లులో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం



**తల్లాడ, మార్చి 21 (మనం న్యూస్):** తల్లాడ మండలంలో నూతనకల్లు గ్రామంలో గ్రామ సర్పంచ్ తూము శ్రీనివాసరావు అధ్యక్షతన మంగళవారం బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, రైతు సమన్వయ మండల అధ్యక్షులు దుగ్గిదేవర వెంకట్ లాల్, వైరా మార్కెట్ వైస్ చైర్మన్ దూపాటి భద్రరాజు, బి ఆర్ ఎస్ జోనల్ చైర్మన్ దిరిశాల దాసురావు, నాయకులు గరిడేపల్లి వెంకటేశ్వరరావు హాజరై మాట్లాడారు. గ్రామాభివృద్ధికి చేయవలసిన నిధులపై సమీక్షించారు. అదేవిధంగా గ్రామంలో పార్టీ బలోపేతానికి, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను తీసుకెళ్లాలని సూచించారు. అనంతరం సత్తుపల్లి నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ గా రెండోసారి ఎన్నికైన శెట్టిపల్లి లక్ష్మణరావును వారు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తూము శ్రీనివాసరావు, వైరా మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాయుడు శ్రీనివాసరావు, గ్రామ రైతు సమితి అధ్యక్షులు తమ్మినేని పాపారావు, నాయకులు శెట్టిపల్లి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లా ప్రజలకు మాజీ ఎంపీ పొంగులేటి ఉగాది శుభాకాంక్షలు



**ఖమ్మం, మార్చి 21 (మనం బ్యూరో) :** ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పాడిపంటలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు సుభిక్షంగా ఉండాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ప్రతిఒక్కరిపై దేవుని కృప ఉండాలని ఆకాంక్షించారు.

## కార్మిక కర్షకుల హక్కుల సాధనకై పోరాడాలి

### – ఆల్‌హమాలి యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు భూక్యా శ్రీనివాసరావు




**ఖమ్మం గాంధీచౌక్ , మార్చి 21 (మనం న్యూస్):** కార్మిక కర్షక హక్కుల సాధనకై పోరాడాలని ఆల్ హమాలి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు భూక్య శ్రీనివాసరావు అన్నారు ఈరోజు ఆల్ హమాలి వర్కర్స్ యూనియన్ త్రి టౌన్ కమిటీ సమావేశం స్థానిక ప్రజాసంఘాల ఆఫీసులో హెచ్ పీరయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆల్ హమాలి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు భూక్య శ్రీనివాసరావు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత హమాలీల హక్కులపై నిర్బంధం ప్రయోగిస్తున్నది హమాలీ యూనియన్లు నేరుగారిచేటందుకు హమాలి నాలుగు కోడులను రద్దు చేస్తోంది అంతేకాకుండా యూనియన్లు పెట్టుకోకుండా సంఘాలు పెట్టుకోకుండా సంఘాల ధర్నాలు చేయకుండా ఆంక్షలు పెడతా ఉన్నది ఆల్ హమాలీలందరికీ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కనీస వేతనాన్ని అమలు చేయాలని హమాలీలందర్నీ ప్రభుత్వ ఉద్యోగులుగా కేటాయించాలని అలాగే హమాలీలు మోసే బస్తాలను 70 కేజీల నుండి 50 కేజీలకు తగ్గించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో హమాలీ యూనియన్ నాయకులు మీనాల మల్లికార్జునరావు, హెచ్ బుజ్జి, నల్ల మాస వీరస్వామి తాళ్లూరు రామకృష్ణ లకావత్ బాలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ అందించే రాయితీలను సద్వినియోగం చేసుకోండి

### – తల్లాడ ఎంపీడీవో రవీందర్ రెడ్డి



**తల్లాడ, మార్చి 21 (మనం న్యూస్):** దివ్యాంగులు ఆర్టీసీ అందించే రాయితీతో కూడిన బస్పాసులను సద్వి నియోగం చేసు కోవాలని, ఆర్టీసీని ఆదరించాలని తల్లాడ ఎంపీడీవో బి.రవీందర్ రెడ్డి సర్పంచ్ పొట్టేటి.సంధ్యారాణి కోరారు. మంగళవారం తల్లాడ రైతు వేదికలో ఏర్పాటు చేసిన దివ్యాంగుల బస్సు పాస్ మేళా, కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వారు పాల్గొని ప్రసంగించారు. అర్హులైన దివ్యాంగులు 50% రాయితీతో కూడిన బస్సు పాసులతో పల్లె వెలుగు ఎక్స్ప్రెస్ డీలక్స్ బస్సులలో ప్రయాణించవచ్చునని వారు అన్నారు. సర్పంచ్ పి సంధ్యారాణి మాట్లాడుతూ సుదూర ప్రాంతాల నుండి సత్తుపల్లి ఆర్టీసీ డిపో వరకు ప్రయాణం చేయలేని దివ్యాంగుల బాధలను అర్థం చేసుకొని డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి గ్రామపంచాయతీలలో ఇలాంటి దివ్యాంగుల బస్సు పాస్ మేళ క్యాంపులను ఏర్పాటు చేయడం హర్షించదగిన విషయమని అన్నారు. ఐడి కార్డు కొరకు ఆర్టీసీ వారికి అందించే రుసుము కూడా చెల్లించలేని స్థితిలో దివ్యాంగులు ఉన్నారని సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి సహృదయం తో ఆర్టీసీ వారికి చెల్లించడం సంతోషకరమని ఎంపీడీవో రవీందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో తల్లాడ పంచాయతీ ఈవో వై సువర్ణ ఉమా, పొట్టేటి బ్రహ్మారెడ్డి, సత్తుపల్లి డిపో లాజిస్టిక్స్ ఎగ్జిక్యూటివ్ ఎస్కే మునీర్ పాషా, సిబ్బంది కిన్నెర ఆనందరావు, కంచి శాంసన్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విశ్వశాంతి విద్యార్థిని అభినందించిన తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ వ్యవస్థాపకులు చింతబట్ల.



**సత్తుపల్లి టౌన్, మార్చి 21 (మనం న్యూస్):** మల్టీ టాలెంటెడ్ క్విడ్ గా రికార్డులు సొంతం చేసుకున్న విశ్వశాంతి విద్యాలయం ( 4వ తరగతి తరగతి ) విద్యార్థి బొర్రా మన్విత్ జగ్గనాధ్ ను తెలుగు బుక్ ఆఫ్ నేషనల్ రికార్డ్స్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు చింతపట్ల వెంకటాచారి అభినందించారు. 2019లో తెలుగు బుక్ ఆఫ్ నేషనల్ రికార్డ్స్ , 2021లో ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ ,ఈ విద్యా సంవత్సరం ఏపీజే అబ్దుల్ కలాం బుక్ ఆఫ్ వరల్ రికార్డ్స్ సాధించిన మన్వితను ఈ సందర్భంగా వెంకటాచారి అభినందించారు.ప్రస్తుతం మన్విత్ వేమన శతకంలోని వంద పద్యాలను అతి తక్కువ సమయంలో దారుణ చేయడం ద్వారా తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో మరో మరో తన పేరు నమోదు చేసుకునేందుకు కృషి చేస్తున్నాడు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మన్వితను వెంకటాచారి ప్రశంసించారు. మన్విత్ ప్రతిభను, తాను సాధించిన రికార్డుల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతిపగల వారిని ప్రోత్సహించడంలో తమ సంస్థ ముందుంటుంది అన్నారు. రికార్డుల సాధనలో భాగంగా ఈ చిన్నారికి సహకరిస్తున్న తల్లిదండ్రులు బొర్రా వెంకట్రావు, జ్యోతి , విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు లను వెంకటాచారి అభినందించారు. కార్యక్రమంలో తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ బాధ్యులు బొమ్మ రెడ్డి శ్రీనివాసరెడ్డి, సృజన సాహితీ సంస్థ నిర్వాహకులు రామకృష్ణ , మధుసూదన్ రాజు పాల్గొన్నారు.

## బిజెపి బండారం తెలిపేందుకే ప్రజా చైతన్య యాత్ర

- యాత్రకు విశేష స్పందన – ప్రశ్నాపత్రం లీకేజీలో బాధ్యులు ఎవరైనా కఠినంగా శిక్షించాలి
- భద్రాచలంకు ప్రభుత్వ హామీలు ఏమైనవి...?
- వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ తో కలిసి పోటీకి ఛాన్స్
- భద్రాచలంలో సిపిఎం పోటీ చేస్తుంది
- విలేకరుల సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని




**భద్రాచలం, మార్చి 21 (మనం న్యూస్) :** బిజెపి అనేక ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ, మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ ప్రజలను మోసం చేస్తూ, పలు ఎన్నికల్లో గెలుస్తూ వస్తోందని బిజెపి పాలన దేశానికి సురక్షితం కాదని, బిజెపి బడా మోసాలను ప్రజలకు చేర్చి, బిజెపిని గద్దె దించడమే లక్ష్యంగా సిపిఐఎం ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర నిర్వహిస్తున్నట్లు, ఈ ప్రజా చైతన్య యాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. భద్రాచలం సిపిఎం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన పాత్రికేయల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిజెపి హయాంలో దేశంలో సురక్షిత పాలన లేదనన్నారు. బిజెపికి దిగదిడుపు పాలనని వ్యాఖ్యానించారు. సెంటిమెంటుతో నిత్యం ప్రజలను బిజెపి మోసగిస్తూ ఉందని అన్నారు. బిజెపిని గద్దె దింపాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు. బిజెపి విధానాలను ఎండ గడుతూ... సిపి(ఐ)ఎం చేపట్టిన ప్రజా చైతన్య యాత్రకు రాష్ట్రంలో విశేష స్పందన లభిస్తుందని తెలిపారు. వరంగల్,హనుమకొండ, భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇప్పటివరకు సాగిన ఈ చైతన్య యాత్రలో ప్రజలు విశేషంగా పాల్గొన్నారు. టీ.ఎస్.పి.ఎస్సీ గ్రూప్ 1 పేపరు లీకేజ్ వ్యవహారంలో బాధ్యులు ఎంతమంది ఉన్నా కఠినంగా శిక్షించాలని పేర్కొన్నారు. ఇంత భారీ లీకేజీ జరిగితే, అది ఒకరిద్దరి వల్లో సాధ్యం కాదని, గుమస్తాలను బాధ్యులుగా చూపి, అసలు కారకులను విడిచి పెట్టడం సరికాదని, లీకేజీ వ్యవహారంలో సమగ్ర విచారణ జరిపి అసలు నేరస్తుల పేర్లు బయటపెట్టాలని, బాధ్యులను కఠినంగా శిక్షించాలని కోరారు. భద్రాచలం అభివృద్ధికి సీఎం ప్రకటించిన వరాల పరిస్థితి ఏమిటి అని తమ్మినేని ప్రశ్నించారు. రూ.100 కోట్లు,రూ.1000 కోట్లు ఏమయ్యాయి అని అడిగారు. భద్రాచలం అభివృద్ధికి వంద రూపాయలు కూడా కేటాయించకపోవడం సోచనీయము అని అన్నారు.తక్షణమే భద్రాచలం అభివృద్ధిని చేపట్టాలని కోరారు.భద్రాచలం కరకట్ట ఎత్తు పెంచాలని,ఆంధ్రాలో కలిసిన ఐదు గ్రామపంచాయతీలు తెలంగాణకు తీసుకురావాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో వామపక్షాల బలాన్ని నిరూపిస్తామని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో వామపక్షాలు బిఆర్ఎస్ తో కలిసి పోటీ చేసే అవకాశం ఉందని తమ్మినేని వెల్లడించారు. బిజెపిని రాష్ట్రంలోకి రానివ్వకుండా ఉండటమే తమ పార్టీ ఉద్దేశం అన్నారు. పొత్తుల విషయం త్వరలోనే స్పష్టత వస్తుందని తెలిపారు. భద్రాచలంలో సీపీఐఎం తప్పక పోటీ చేస్తుందని వెల్లడించారు. గతంలో భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గంలో ఏడుసార్లు సిపిఎం అభ్యర్థులు గెలిచిన విషయాన్ని గుర్తు చేశారు. గతంలో ఎమ్మెల్యేలుగా పనిచేసిన కుంజా బొజ్జి, సున్నం రాజయ్య ఇక్కడ ఎమ్మెల్యేలుగా ఆదర్శవంతమైన సేవలు అందించారని గుర్తు చేశారు. వారి సేవలు స్థానికుల్లో చిరస్మరణీయంగా మిగులుతాయని తెలిపారు.అకాల వర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ ఇప్పటివరకు సిపిఐఎం ప్రజా చైతన్య యాత్ర భద్రాచలం వరకు 400 కిలోమీటర్ల సాగిందని తెలిపారు. బిజెపి పాలన వైఫల్యాలను ఎండగడుతూ... సాగుతున్న ఈ యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. దేశ ప్రజలను బిజెపి బడా మోసం చేస్తుందని ఆరోపించారు. భద్రాచలం అభివృద్ధిలో అందరూ మోసం చేశారని గుర్తు చేశారు.రామ జపం చేయటమే తప్ప,రాముని ప్రాంతం భద్రాచలానికి బిజెపి చేసింది ఏమీ లేదని తెలిపారు. విజ్ఞులైన ప్రజలు బిజెపి మోసాలను గుర్తించి, రానున్న ఎన్నికల్లో ఆ పార్టీకి తగు బుద్ధి చెప్పాలని గుర్తు చేశారు. భద్రాచలం మాజీ ఎంపీ డాక్టర్ మీడియా బాబురావు మాట్లాడుతూ...పోడు భూములకు పట్టాలివ్వాలని కోరారు.సిపిఎం ప్రజా చైతన్య యాత్ర విజయవంతంకు ప్రతి ఒక్కరు చేయాలని ఆకాంక్షించారు. ఈ విలేకరుల సమావేశంలో... సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు భాస్కర్, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు, భద్రాచలం నియోజకవర్గ కన్వీనర్ మచ్చ వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జు.బ్రహ్మాచారి, ఎంబీ నర్సారెడ్డి, సిపిఎం భద్రాచలం మండల కార్యదర్శి గడ్డం స్వామి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మర్లపాటి రేణుక, సిపిఎం పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు భీమవరపు వెంకటరెడ్డి, వై..వెంకటరామారావు, పి.సంతోష్, లీలావతి తదితరులు పాల్గొన్నారు.

## 23 న సాయంత్రం 4 గంటలకు గాంధీ చౌక్ లో భారీ బహిరంగసభ

### – సిపియం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు



**ఖమ్మం, మార్చి 21 (మనం బ్యూరో) :** బిజెపి – మోదీ ప్రభుత్వం దేశంలో ఏక కాలంలో అనుసరిస్తున్న మతోన్మాద, కార్పోరేటీకరణ విధానాల వలన మత ఘర్షణలు, దేశ ప్రజల సంపద దోపిడీ జరుగుతుందని ఈ విధానాలను చైతన్యంతో తిప్పి కొట్టాలని ప్రజలకు వివరిస్తూ జరుగుతున్న జన చైతన్య యాత్ర ను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. స్థానిక సిపిఎం త్రీ టౌన్ కార్యాలయంలో తుశాకుల లింగయ్య అధ్యక్షతన జరిగిన టౌన్ విస్తృత సమావేశం లో నున్నా మాట్లాడుతూ రాజ్యాంగం పట్ల ఏమాత్రం గౌరవం బిజెపి కి లేదన్నారు. రాజ్యాంగ బద్ధ స్వతంత్ర సంస్థలను తమ అధికారం తో కీలు బొమ్మలు చేసి ఆడిస్తున్నారని విమర్శించారు. ఈ చర్యలు ప్రశ్నించిన వారిని రాజ్యాంగ యంత్రాన్ని ఉపయోగించి తప్పుడు కేసులతో తీవ్ర అణిచివేతకు గురిచేస్తుందన్నారు. దేశ భక్తి యుత బాధ్యతతోని బిజెపి యొక్క ప్రజావ్యతిరేక విధానాలను వివరించేందుకు ఈ యాత్ర చేపట్టటం జరిగిందని ఈ సందర్భంగా 23న సాయంత్రం 4గంటలకు ఖమ్మం గాంధీ చౌక్ లో జరుగు భారీ సభలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ మాట్లాడుతూ బిజెపి కి వ్యతిరేకంగా జరుగుతున్న ఈ సభలో రాష్ట్ర రవాణా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, యాత్ర బృందం నాయకత్వం పాల్గొంటున్నారని ఈ సభలో బిజెపి వ్యతిరేక శక్తులంతా అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై. విక్రమ్, జిల్లా కమిటీ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు, నాయకులు పత్తిపాక నాగసులోచన, యస్ కె సైదులు, కార్పొరేటర్ యల్లంపల్లి వెంకట్రావు, పోతురాజు జార్జి, రంగు హనుమంతచారి, సారంగి పాపారావు, జిబి చౌదరి, పున్నయ్య, చీకటిమళ్ళ శ్రీను, అలివేలు, భూక్యా సుభద్ర, బొగ్గారపు నాగేశ్వరరావు, మద్ది శ్రీను, మండల వీరస్వామి, వెంకన్న, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి మతోన్మాద కార్పొరేట్ శక్తులను దేశం నుండి తరిమికొట్టాలి

- దేశమంటే అంబానీ ఆదాని ల సొత్తు కాదు
- కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్న బిజెపి ప్రభుత్వం
- కుల,మతాలలో చిచ్చుపెట్టే దుర్మార్గపు చర్య బిజెపి ది
- దేశంలో ఏ పార్టీ అయినా దుర్మార్గపు చర్యలకు పాల్పడితే సహిస్తూ ఊరుకోం
- బీసీ జనాభా లెక్కలు తేల్చండి అంటూ డిమాండ్
- జన చైతన్య యాత్ర పాల్వంచ సభలో తమ్మినేని

**పాల్వంచ టౌన్, మార్చి 21 (మనం న్యూస్)** : దేశంలోని బిజెపి లాంటి మతతత్వ రాజకీయ పార్టీలను దేశం నుండి తరిమికట్టాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పిలుపునిచ్చారు.దేశం మొత్తానికి చిచ్చుపెట్టే పార్టీగా బిజెపి ఈరోజు అవతరిస్తుందని.బిజెపికి తెలంగాణ రాష్ట్రంలో చోటు లేదని అన్నారు. రాష్ట్రంలోనే కాదు దేశంలో కూడా చోటు లేదన్నారు.కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్న బిజెపి పార్టీని రూపుమాపాలని అన్నారు.బిజెపి పార్టీ మనసుల మధ్య ఐక్యతను చెడగొట్టి దుర్మార్గమైన కుట్రలు పన్నే సిద్ధాంతం అని అందుకే బిజెపిని మతోన్మాద పార్టీ అంటున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు.కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని అన్నారు.బిజెపి మతోన్మాదం కార్పొరేట్ విధానాలను వ్యతిరేకిస్తూ సిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన జనచైతన్య యాత్ర మంగళవారం పాల్వంచకు చేరుకుంది యాత్ర బృందానికి పార్టీ శ్రేణులు నాగారం బ్రిడ్జి దగ్గర ఘన స్వాగతం పలికారు అనంతరం వందలాది ద్విచక్ర వాహనాలు తో పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో సిపిఎం పట్టణ కార్యదర్శి దొడ్డ రవికుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ బిజెపి అంటే హిందువుల పార్టీ అని అనుకుంటున్నారు చాలా తప్పు హిందువుల కోసం పోరాడే పార్టీ కాదు బిజెపి అగ్రకులాల యొక్క మేలు కోరుతుందని అగ్రకులాల రాజ్యం కోరుతుందని అన్నారు బ్రాహ్మణుల ఆధిపత్యం కోరుతుందని బ్రాహ్మణులు అంటే బ్రాహ్మణ సిద్ధాంతం బ్రాహ్మణులందరూ చెడ్డ వారని కాదు మనలో కూడా విప్లవ భావాలు ఉన్నారు బ్రాహ్మణ కులాన్ని ఏమి అనక్కర్లేదు బ్రాహ్మణ భావజాలం తరతరాలుగా హిందూ దేశాన్ని భారతదేశాన్ని ఆధిపత్యం లో పెట్టుకొని బ్రాహ్మణ వాద సిద్ధాంతం అనువాద సిద్ధాంతం పురాతన ధర్మశాస్త్రల పేరుతో కులాలను కట్టడి చేసే సిద్ధాంతం అన్నారు.మాదిగలు చెప్పులే కుట్టాలి కుమ్మరి వాళ్ళు కుండలే చేయాలి ఆ కులంలో పుట్టినవాడు,ఆ కులవృత్తులే చేయాలి తప్ప చదవకూడదు ఆస్తి ఉండకూడదు ఇంజనీర్ కాకూడదు కాకూడదు అనే తప్పుడు సిద్ధాంతం బిజెపి పార్టీది అన్నారు. హిందూ కులాల్లో అత్యధికులు బీసీలను అందులో ఎంబీసీ బీసీలకు రిజర్వేషన్లు ఉందా లేదు ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్లు దక్కుతున్నాయి పేదరికంలో బీసీలు 53% ఉన్న వీరందరికీ ఎందుకు రిజర్వేషన్ దక్కడం లేదని అన్నారు.అందుకు కారణం బీసీలకు జనాభా లెక్క లేదని అన్నారు.ఎస్సీ ఎస్టీలు అయితే అడిగి రాసుకుంటారు.అదే బీసీలు అయితే ఏ కులమని అడగరు అడగాలని ప్రభుత్వం నిర్ణయం చేయలేదు అందుకే సిపిఎం సిపిఐ వామపక్షాలు కాంగ్రెస్ ఇతర పార్టీలు అన్నీ కూడా బీసీలకు జనాభా లెక్కలు చేయాలని ఏ కులం వారు ఎంతమంది ఉన్నారు లెక్కలు ప్రకటించాలని డిమాండ్ చేశారు.బిజెపి ప్రభుత్వం మోడీ చేయాల్సిన పని చేయకపోగా పార్లమెంట్లో ఈ ప్రశ్న అడిగితే మేము లెక్కలు తీయదల్చుకో లేదని ఘర్షణలు జరుగుతాయని సాకులు చెప్పడం దుర్మార్గమన్నారు.దీని అర్థం ఏంటంటే బీసీలు లెక్క తేలితే మా వాటా ఎంత మాకు రిజర్వేషన్ ఇవ్వరా అని అడుగుతారని దాంతో అగ్రకులాల పదవులు ఆస్తులు అవకాశాలు ఊడిపోతా యనే భయంతో బిజెపి వాళ్ల ఈ పని చేయడం లేదని అన్నారు.బీసీల రిజర్వేషన్ జనాభా లెక్కలు తిరస్కరించే పార్టీ హిందువులకు మేలు చేసే పార్టీ ఎలా అవుతుందని ప్రశ్నించారు.ఇది ప్రజలు ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు ఇట్లాంటి దుర్మార్గమైన విధానం ఉన్న బిజెపిలో బీసీ నాయకులు ఎలా చేరుతారని ఆయనే అన్నారు కేవలం రాజకీయం డబ్బు పరుగుల కోసం తప్ప మెయిల్ చేసే విధానం ఎక్కడ ఉందని ఆలోచించాలన్నారు బిసి ప్రధానమంత్రి అయ్యారు కానీ బీసీ కులానికి మాత్రం మోడీ మేలు చేయడం లేదని చెప్పారు.ఆ పదవిలో ఉన్నోళ్లు దేశ కుబేరు చెప్పినట్లు వినాలి తప్ప ప్రజల పట్ల సానుకూలత ఉండాలి కష్టాలు పట్ల కనికరం ఉండాలి.ఆ రకంగా ప్రభుత్వ బాధ్యులు ఎమ్మెల్యేలు మంత్రులు ఏమి చేయకపోతే మాత్రం శిక్షించే కాలం వస్తుందని దగ్గర్లోనే ఉందని చెప్పారు.మోడీ అధికారంలోకి రాగానే విదేశాల్లో ఉన్న 80 కోట్ల బ్లాక్ మనీని ఒక్కొక్కరు ఖాతాలో 15 లక్షలు వేస్తానని చెప్పి తొమ్మిదేళ్లు దాటిన 15 పైసలు కూడా ఇవ్వలేదన్నారు.రెండు కోట్ల ఉద్యోగాలు ప్రతి సంవత్సరం ఇస్తామని చెప్పి ఇవ్వలేదన్నారు అంతేకాకుండా ప్రజలు రైతు కార్మిక వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటూ ప్రభుత్వ సొమ్ము అంతా కుబేరులకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు.లక్షల కోట్ల రూపాయలను ప్రజల సొమ్మును దోచుకుని ప్రపంచంలోనే మూడో స్థానంలో ఉన్న కుబేరుడు అదానికి ఇది అరెస్టు చేయకుండా ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయడానికి విచారణ పేరుతో తిప్పడం చూస్తున్నామన్నారు.బీజేపీ ప్రభుత్వంకి వ్యతిరేకంగా సిపిఎం పార్టీ ఎందుకు యాత్ర చేపట్టవలసి వచ్చిందో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు.ప్రజా వ్యతిరేక విధానాలు ఏ ప్రభుత్వం తీసుకున్న సిపిఎం పార్టీ సహించదని అన్నారు.జనచైతన్య యాత్రకు సిపిఐ జిల్లా కార్యదర్శి షబ్బీర్ భాష మండల కార్యదర్శి పూర్ణ చందర్రావు సంఘీభావం తెలిపి ప్రసంగించారు ఈ సభలో రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినే సుదర్శన్ రావు, మాజీ పార్లమెంటు సభ్యులు మీడియం బాబురావు,సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య,సిపిఎం రాష్ట్ర నాయకులు మచ్చ వెంకటేశ్వర్లు,ఏజీ రమేష్ జిల్లా కమిటీ సభ్యులు, పాలడుగు భాస్కర్, ఎం జ్యోతి,ఎంబి నర్సారెడ్డి,కొక్కరపాటి పుల్లయ్య,కే బ్రహ్మాచారి,ముదిగొండ రాంబాబు,అన్నవరపు సత్యనారాయణ, కొండబోయిన వెంకటేశ్వర్ల,టౌన్ కమిటీ సభ్యులు కే సత్య, వాణి, నిరంజన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ దేశాలలో భారత దేశానికి ఒక ప్రత్యేకమైన స్థానం

- మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి
- నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో నైబర్ హుడ్ యూత్ పార్లమెంట్



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 21 (మనం ప్రతినిధి)** : కొత్తగూడెం నగరంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో నెహ్రూ యువకేంద్ర వారి ఆధ్వర్యంలో జరిగిన నైబర్ హుడ్ యూత్ పార్లమెంట్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భద్రాద్రి కొత్తగూడెం మునిసిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి , కౌన్సెలర్ పరమేష్, ఎస్.ఐ సయ్యద్ షాహిన్ పాల్గొని ప్రసంగించారు. ముందుగా జ్యోతి ప్రజ్వల చేసి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం రిసోర్స్ పర్సన్స్ జి-20, మిషన్ లైఫ్, సిరి ధాన్యాల గురించి 640 యువతకు వివరించి యువత దేశ ప్రగతిలో భాగస్వామ్యం కావాలని అన్ని రంగాలలో యువత ముందు ఉండాలని చెడు వ్యసనాలకు బానిసలుగా మారకుండా దేశాభివృద్దే ధ్యేయంగా ముందుకు నడవాలని ఆశించారు. ప్రపంచ దేశాలలో భారత దేశానికి ఒక ప్రత్యేకమైన స్థానం ఉందని దానికి కారణం యువత మాత్రమే అని తెలియచేసారు వివేకానంద, అబ్దుల్ కలాంల స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు నెహ్రూ యువ కేంద్రం వారు చేస్తున్న కార్యక్రమాల గురించి తెలుసుకుని అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి అధ్యక్షత వహించగా , నెహ్రూ యువ కేంద్ర అధికారి భానుచందర్, ప్రజ్వల యువజన సంఘం అధ్యక్షులు చింతమల పాపయ్య ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు సుధీర్ రిసోర్స్ పర్సన్స్ డాక్టర్ హవిల ఎస్ఆర్ఎఎస్ డిగ్రీ కళాశాల కొత్తగూడెం ప్రిన్సిపల్, డాక్టర్ నారాయణమ్మ, ప్రిన్సిపల్ టిబిజికెఎస్ 11మెన్ కమిటీ సభ్యులు కాపుకృష్ణ, గౌస్, మాజిద్, దొమ్మేటి నాగేశ్వరరావు, నాగరాజు మరియు కోఆర్డినేటర్ కృషి విజ్ఞాన కేంద్రం కొత్తగూడెం మరియు కళాశాల అధ్యాపకులు విద్యార్థులు, ఎస్ఆర్ఎఎస్ కళాశాల విద్యార్థులు, ప్రియదర్శిని కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ను గెలిపించండి..అభివృద్ధి ఏమిటో చూపిస్తాం

- మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్
- నియోజకవర్గంలో 21 రోజుకు చేరుకున్న హాథ్ సే హాథ్ జోడయాత్ర



**కల్లూరు, మార్చి 21 (మనం న్యూస్):** నియోజకవర్గంలో నిర్విరామంగా కొనసాగుతున్న హాథ్ సే హాథ్ జోడో యాత్ర 21వరోజుకు చేరుకుంది. మండలంలోని పడమర లోకవరం, లోకవరం గ్రామాలలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, అభివృద్ధి ప్రదాత ఏ ఐ సి సి సభ్యులు, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేసి జోడో యాత్రను ప్రారంభించారు. గడప గడపకు వెళ్లి కాంగ్రెస్ గెలుపు ఆవశ్యకతను వివరించారు. కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమని తెలుపుతూ రాహుల్ గాంధీ సందేశ పత్రముతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై రూపొందించిన చార్జిషీట్ ని ప్రజలకు అందజేశారు.ఈ సందర్భంగా సంభాని చంద్రశేఖర్ మాట్లాడుతూ బి ఆర్ యస్ పార్టీ మోసపూరితమైన హామీలు ఇచ్చి అధికారాన్ని దక్కించుకొని, ప్రజల సంక్షేమాన్ని తుంగలో తొక్కారని అన్నారు.మూడు ఎకరాల భూమి ఇస్తామని, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని ,రైతు రుణమాఫీ చేస్తామని మోసం చేశారు. ఉద్యోగాల పేరుతో నిరుద్యోగుల జీవితాలని చీకటిమయం చేశారని, ప్రభుత్వ అసమర్థత వలన పేపర్ లీకులతో నోటిఫికేషన్లు రద్దు చేసి వారి ఆశలపై నీళ్లు చల్లారని మండిపడ్డారు. వర్షాల వలన దెబ్బతిన్న పంటలకు తక్షణమే నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.హస్తానికి 5వేళ్లు అధికారంలోకి రాగానే ప్రజలకు 5మేళ్ల ల హామీల గురించి తెలియజేశారు.ఏకకాలంలో రైతులకు 2 లక్షల రుణమాఫీ,ఆడబిడ్డలకు రూ. 500 లకే గ్యాస్ సిలిండర్,ఇందిరమ్మ ఇంటికి 5 లక్షల సాయం,ఇంట్లో ఇద్దరు వృద్ధులు ఉంటే కనీస పెన్షన్ 5000,మొదటి ఏడాది 2 లక్షల ఉద్యోగాల భర్తీ.ఉంటుందని తెలిపారు.ఇందిరమ్మ కాంగ్రెస్ పార్టీ మీకు అండగా ఉంటుందని, ప్రతి సంక్షేమపథకాన్ని కాంగ్రెస్ నిర్వర్తిస్తుందని, భవిష్యత్తులో రాబోయేది రైతురాజ్యమని, పేదప్రజల బ్రతుకులు మారే కాలం ఆసన్నమైందని అన్నారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు బైరెడ్డి మనోహర్ రెడ్డి, స్టేట్ ఎస్సీ సెల్ కన్వీనర్ కొండూరు కిరణ్, కల్లూరు మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీనివాస రెడ్డి, మాజీ ఎంపిటిసి కృష్ణారెడ్డి, మాజీ ఎంపిపి గోపాలస్వామి, ఎస్సీ సెల్ లింగపోగు కృష్ణ, బిసి సెల్ పుల్లారావు, పోతురాజు నరేంద్ర యారకారెడ్డి బసివిరెడ్డి, గుగులోత్ శంకర్, కోలా కృష్ణయ్య, అద్దంకి వెంకటేశ్వరరావు, కోలా శివ, కల్యాణపు వంశీ కృష్ణ, పోతురాజు నరేంద్ర, కల్లేపల్లి రమేష్, చుక్కా, కుటుంబరావు, కంచపోగు నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆ రోజుల్లో మౌలిక సౌకర్యాలు లేవు..!

## – కవి సమ్మేళనం సన్మానోత్సవ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాములు నాయక్..



**వైరా, మార్చి 21 (మనం న్యూస్) :** తాము చదువుకునే రోజులలో, ఈ రోజులలో ఉన్నటువంటి మౌలిక సదుపాయాలు, రవాణా సౌకర్యాలు, ఆర్థిక వసతులు ఏమీ లేవని ...అయినా కూడా ఆనాడు మాకు బోధించిన గురువులు సహాయ సహకారాలతో ఎంతో కష్టపడి చదువు కున్నామని.. ఉన్నతంగా ఎదిగామని వైరా ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ గత రోజుల పరిస్థితులను గుర్తు చేశారు వైరా మండల ఎంపీడీవో కార్యాలయంలో వైరా మండల ఉపాధ్యాయ కవులు కళాకారులకు నూతన తెలుగు సంవత్సరాది శుభకృత్ నామ సంవత్సర ఉగాది పర్వదిన సందర్భంగా కవి సమ్మేళనం సన్మానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా గురువులలో దాగి ఉన్న కవులు, రచయితలు, గాయకులను ప్రత్యేకంగా ఆయన శాలువాలతో సన్మానించారు. అదేవిధంగా వైరా మండలంలోని వివిధ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులు ఎమ్మెల్యే ని ప్రత్యేకంగా సన్మానించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజులలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు, మార్కెట్ చైర్మన్ బీడేకే రత్నం ,ఎంపీపీ వేల్పులు పావని, జడ్పీటీసీ నంబూరి కనకదుర్గ,గురువులు నాగబత్తిన భాస్కరరావు, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు సూర్య భాస్కరరావు , రామాలయ ఆలయ చైర్మన్ మిట్టపల్లి సత్యం బాబు ఎంఈఓ వెంకటేశ్వర్లు, వైరా పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మద్దెల రవి, వైరా పట్టణ సోషల్ మీడియా కన్వీనర్ మోటపోతుల సురేష్, వివిధ పాఠశాలల పనిచేస్తున్న ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వనమాకు కృతజ్ఞతలు తెలియజేసిన ఏపీఎంలు, సీసీలు



**పాల్వంచ టౌన్, మార్చి 21 ( మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సర్ఫ్ ఏపీఎం లకు సీసీలకు జీవో 11 ద్వారా జీతభత్యాలు 20% పెంచడంతో చుంచుపల్లి సుజాతనగర్ లక్ష్మీదేవి పల్లి పాల్వంచ మండలాల ఏపీఎంలు సీసీలు ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావుని వారి నివాసంలో మర్యాదపూర్వ కలుసుకొని పూల బొకే అందజేసి శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి ఏ పి ఎం రామకృష్ణ సీసీ లు నరసింహారావు భాగ్యమ్మ సత్యవతి సుజాతనగర్ ఏ పి ఎం మీరాభి శిరీష భారతి శ్రీలక్ష్మి లక్ష్మీదేవి పల్లి ఏ పి ఎం రాజు ప్రభావతి రామ తిరుపతి భాస్కర్ సావిత్రి పాల్వంచ ఏపిఎం రాంబాబు సీసీలు మురళి శ్రీనివాస్ రవి పాల్గొన్నారు



# కంటి వెలుగును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి...

## – కంటి వెలుగు ప్రారంభించిన ఎంపీపీ బెల్లం ఉమా

**ఖమ్మం రూరల్, మార్చి 21 (మనం న్యూస్) :** ఖమ్మం రూరల్ మండలంలోని బారుగూడెం గ్రామంలో నిర్వహించిన కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీపీ బెల్లం ఉమా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కంటి వెలుగు తెలంగాణ రాష్టంలో కంటిచూపు సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ఈ పథకం రూపుదిద్దుకుంది. ఈ పథకాన్ని ప్రభుత్వ ఖర్చుతో ఉచితంగా తెలంగాణలోని అన్ని జిల్లాల ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి, కళ్లద్దాలు, అవసరమైన వారికి శస్త్రచికిత్సలు, మందులను అందజేస్తుంది అన్నారు. వైద్యులు శ్రీదేవి రవీందర్ నాయక్ కంటి గురించి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలోని పల్లెర్ల పాండయ్య సుడా డైరెక్టర్ గూడ సంజీవరెడ్డి రైతు కన్వీనర్ వెంకన్న ముత్యం కృష్ణారావు వెంకటనారాయణ లక్ష్మయ్య వెంకన్న భాస్కరరావు గుతేటి నాగులు కార్యదర్శి రేఖ తదితరులు పాల్గొన్నారు..

# పార్లమెంట్ లో బీఆర్ఎస్ ఎంపీల విభిన్న ఆందోళన

## – పార్లమెంట్ ఫస్ట్ ఫ్లోర్ ఎక్కి బ్యానర్లు, నినాదాలతో హోరెత్తించిన ఎంపీలు
## – ఎంపీల ఆందోళనతో ఆసక్తికర చర్చ
## – ప్రజలు గమనిస్తున్నారు... కేంద్రానికి గుణపాఠం ఖాయం
## – లోక్ సభలో బీఆర్ఎస్ పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు



**ఖమ్మం, మార్చి 21 (మనం బ్యూరో) :** అదానీ అంశంపై బీఆర్ఎస్, విపక్ష ఎంపీలు పార్లమెంట్ లో కేంద్రంపై మరింత పట్టు బిగిస్తున్నారు. పట్టిన ఉడుం పట్టుతో దృఢ సంకల్పంతో మరింత ముందుకు సాగుతున్నారు. మోడీ దిగొచ్చి, వాస్తవాలు ప్రజల ముందుంచేంత వరకు పోరాటాన్ని మరింత ఉధృతం చేయాలనే లక్ష్యంతో కార్యోన్ముఖులై ఢిల్లీ కేంద్రంగా సత్తా చాటుతున్నారు. మంగళవారం కూడా అదానీ అంశంపై ఎంపీల విభిన్న ఆందోళనతో పార్లమెంట్ హోరెత్తింది. అదానీ – హిడెన్ బర్గ్ అంశంపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ వేయాలి....అదానీని అరెస్ట్ చేయాలి... ప్రధాని మోదీ నోరు తెరిచి వాస్తవాలు ప్రజలముందుంచాలని డిమాండ్ చేస్తూ , బిగ్గరంగా నినాదాలు చేస్తూ బీఆర్ఎస్, విపక్ష ఎంపీలు పార్లమెంట్ బిల్డింగ్ లోని ఫస్ట్ ఫ్లోర్ పైకి ఎక్కి ఆందోళనకు దిగడంతో గందరగోళ పరిస్థితి ఏర్పడింది. రోజు వారీ ఆందోళనకు భిన్నంగా ఎంపీలు మంగళవారం పార్లమెంట్ భవన్ లోనే ఆందోళనకు దిగడం సర్వత్రా చర్చనీయమైంది. ఉదయం సభ వాయిదా పడగానే బీఆర్ఎస్ , విపక్షాల ఎంపీలు పార్లమెంట్ భవనంలోని ఫస్ట్ ఫ్లోర్ కు చేరుకుని, నినాదాలున్న ప్లెక్షీ బ్యానర్ తో ప్రత్యేకంగా ఆందోళన చేయడం దేశ ప్రజల్ని ఆశ్చర్యానికి గురిచేసింది. పార్లమెంట్ చరిత్రలో ఈ తరహాలో ఎంపీలు ఆందోళనకు దిగడం చాలా అరుదంటున్నారు.ఈ సందర్భంగా లోక్ సభ లో బీఆర్ఎస్ పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రధాని మోడీ మోనాన్ని వీడాలని కోరారు.తక్షణమే అదానీ అంశంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీని వేసి, పార్లమెంట్లో ఈ అంశంపై చర్చకు అనుమతించాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై దేశ వ్యాప్తంగా ప్రజలు వాస్తవాలు తెలుసుకోవాలని భావిస్తున్నారని, కేంద్రం నోరు మెదపకపోవడంతో అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఏమీ లేకపోతే పార్లమెంట్ లో ఎందుకు చర్చ జరపకుండా పారిపోతున్నారని నామ కేంద్రాన్ని ప్రశ్నించారు. బాధ్యత గల ప్రతిపక్షం కనుకనే బీఆర్ఎస్ ప్రజల పక్షాన నిలబడి ఉద్యమిస్తోందని తెలిపారు. కేంద్రం మొండికేస్తే మరింత రాటుతేలుతామని స్పష్టం చేశారు. సభలను కావాలనే వాయిదా వేసుకుంటూ పోతూ కేంద్రం అదానీకి అంటకాగుతుందని, ప్రజలు గమనిస్తున్నారని , మోదీ దిగిరాకపోతే సరైన సమయంలో సరైన గుణపాఠం నేర్పడం ఖాయమని నామ పేర్కొన్నారు.అదానీ అంశంపై చర్చించకుండా సభలను కావాలనే వాయిదా వేస్తూ విలువైన సమయాన్ని, ప్రజా ధనాన్ని కేంద్రం వృధా చేస్తుందని నామ అన్నారు.

# మార్చి 23న భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్,ల 92వ వర్ధంతి



**ఇల్లందు, మార్చి 21 (మనం న్యూస్) :** మార్చి 23న భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్,ల 92వ వర్ధంతి. సందర్భంగా దేశంలో జరుగుతున్న మత విద్వేష, ఉన్మాద దాడులకు వ్యతిరేక పోరాట నినాదంతో వర్ధంతి సభలు జరుపుకోవాలని పి డి యస్ యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కాంపాటి పృథ్వీ. విద్యార్థి–యువకులకు పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన ప్రకటన విడుదల చేశాడు. వలస పాలకుల దోపిడీ పీడనలకు వ్యతిరేకంగా పోరాడుతూ భారతీయ సమాజానికి ఇంక్విలాబ్ జిందాబాద్ అనే నినాదం ఇచ్చి బ్రిటిష్ సామ్రాజ్యవాదుల గుండెల్లో నిద్రపోయి 23 సంవత్సరాల ప్రాంతంలోనే ఉరికొయ్యలపై ఊయలలూగి చెరసాలలను హేళన చేసి అమరత్వం పొందిన వీరులు. భగతసింగ్,రాజగురు,సుఖదేవులు నేటి తరానికి స్ఫూర్తి కావాలని అన్నారు. భారతీయ సమాజాన్ని పట్టిపీడిస్తున్న రుగ్మతల్లో మతం ఒకటి అంటూ మతంపై భగత్ సింగ్ స్పష్టమైన వైఖరితో ఉన్నాడని వారు అన్నారు. ప్రజల అజ్ఞానాన్ని మూఢనమ్మకాలని పాలకులు తమ ప్రయోజనాలకు అనుగుణంగా ఎలా ఉపయోగించుకుంటారో వివరిస్తూ అన్ని మతాల సారం అంతిమంగా దోపిడీపాలకవర్గాలకు ఉపయోగపడేదేనని కుండబద్దలు కొట్టినట్లు ప్రజలకు భగత్ సింగ్ విడమర్చి చెప్పాడని వారు తెలిపారు. నేడు దేశంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం మతతత్వ విధానమేనని దేశంలో మతవిద్వేషాలను పెంచి పోషిస్తూ ప్రశ్నించే వారిపై ఉక్కుపాదం మోపుతూ ప్రజాస్వామ్య హక్కులను కాల రాస్తూనే తిరిగి భగత్ సింగ్ కు నిజమైన వారసులం మేమే అంటూ ముందు వరసలోకి వస్తున్న పచ్చి అభివృద్ధినిరోధకుల మత తత్వశక్తుల పన్నాగాలను తిప్పికొట్టేందుకు నేటి విద్యార్థి యువతరం ముందుకు రావాలని ఆస్ఫూర్తితోనే జరిగే భగత్ సింగ్ రాజగురు,సుఖదేవుల వర్ధంతి సభలలో విద్యార్థి– యువతరం పెద్ద సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# పివికే–5బి పంప్ హౌస్‌ను తనిఖీ చేసిన కొత్తగూడెం ఏరియా జీఎం



**సింగరేణి/కొత్తగూడెం, మార్చి 21 (మనం న్యూస్) :** కొత్తగూడెం ఏరియా జిఎం జక్కం రమేశ్ ఎండాకాలం వచ్చిన దృష్టా, పివికే–5బి జంగిల్ కి ఉన్న పంప్ హౌస్ ను తనిఖీ చేసినారు. పంప్ ఆపరేటర్ రక్షణ దృష్ట్యా పంప్ హౌస్ చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించాలని, రుద్రంపూర్ కాలనీకి సరిపడా త్రాగు నీరు ను మైన్ నుంచి ఫిల్టర్ బెడ్ కు పంపించాలని, రెండు బోర్ హోల్స్ నుంచి తప్పని సరిగా సుబ్మెర్సిబుల్ పంప్స్ ను అమర్చి, నడచే విధముగా చూడాలని, దీనివల్ల పివికే–5 నందు ఒకటవ సీమ్ లో ఉన్న నీళ్ళు కాలి ఔతాయని, దాని వలన కింగ్ సీమ్ లొ కంటినూయస్ మైనర్ సేఫ్టీ గా పని చేస్తుందని, రెండు యు జి బోర్ హోల్స్ నుంచి నీటిని ప్రతి రోజు తీయటం వలన, వికే–7 మైన్ నందు ఉన్న పంప్స్ ను తీసి వేయవచ్చని, దీని వలన త్వరతగతిన వికే–7 మైన్ ను మూయుట త్వరగా ఔతుందని, దీని వలన వికే కోల్ మైన్ ను ప్రారంభించ వచ్చని, రుద్రంపూర్ మరియు గౌతంపూర్ కాలనీ లో ఉంటున్న కాలని వాసులకు నీటి కొరకు ఎలాంటి ఇబ్బందీ పడవలసిన అవసరం లేదని తెలియజేసినారు. మైన్ ఏజెంట్ బూర రవీందర్ కు మరియు గ్రూప్ ఇంజినీర్ ఉపేందర్ కు సూచనలు చేసారు.కార్మికుల కాలినడక ద్వారా మైన్ లొ ఉన్న పని స్తలాలకు వెళ్ళు సమయము తగ్గించుటకు మ్యాన్ రైడింగ్ సిస్టమ్ ను త్వరగా స్టార్ట్ చేయవలిచసినదిగా మైన్ అధికారులకు చెప్పినారు. ఈ కార్యక్రమములో కొత్తగూడెం ఏరియా జిఎం జక్కం రమేశ్, మైన్ ఏజెంట్ బూర రవీందర్, గ్రూప్ ఇంజినీర్ ఉపేందర్, సర్వేయర్ ప్రదీప్ మరియు సీనియర్ సెక్యూరిటి ఆఫీసర్ రమణారెడ్డి పాల్గొన్నారు.

## వివేకవర్ధనిలో ఉగాది పండుగ సంబరాలు



**లక్ష్మీదేవిపల్లి, మార్చి 21 (మనం న్యూస్) :** స్థానిక లక్ష్మిదేవిపల్లిలో శ్రీ వివేకవర్ధని స్కూలులో ఉగాది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మహా సరస్వతి దేవి అలంకరణలో 10వ తరగతి విద్యార్థిని హంసిక అమ్మవారి వేష ధారణలో కన్నుల విందు చేసింది.మన పంచాంగ శ్రవణం, ఉగాది పచ్చడి వితరణ లాంటి సంప్రదాయ కార్య క్రమాలు ప్రదర్శన చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమ్మ మహేష్ మాట్లాడుతూ విద్యార్థులను అభినందిస్తూ వ్యవసాయ ఆధారిత సంవత్సరం ఉగాది అని, ఈ పండుగ ప్రాముఖ్యతను చెబుతూ పిల్లలు గొప్ప విద్యావంతులు కావాలి అన్నారు.

## ఆయుష్ వైద్య విధానం పై అవగాహన



**కల్లూరు, మార్చి 21 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయుష్ ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో సాంప్రదాయ వైద్య విధానాలపై అవగాహన కల్పించడం కోసం ప్రభుత్వ హోమియోపతి పెనుబల్లి వైద్యాధికారి డాక్టర్ బి శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా స్థానిక ఎంపీపీ బీరవల్లి రఘు అధ్యక్షతన అవగాహన కల్పించారు. మండలంలో ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని సాంప్రదాయ వైద్య ,విధానాలపై ఆరోగ్య అవగాహన కల్పించారు. ఆయుష్ వైద్య సిబ్బంది ఎం వెంకటేశ్వరావు, జి రాంప్రసాద్ పాల్గొన్నారు. అనేక వ్యాధులు గురించి పిల్లలకు క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో నారాయణపురం సర్పంచ్ , జిల్లా జడ్పీ కో ఆప్షన్ సభ్యులు, స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు, స్టాఫ్ పాల్గొని పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆయుష్ హెల్త్ కిట్టు, స్కూల్ పిల్లలకు రాగి లడ్డు పంపిణీ చేయడం జరిగినది.

## వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలను పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారి



**ఆళ్లపల్లి, మార్చి 21 (మనం న్యూస్) :** మండల వ్యాప్తంగా అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను మంగళవారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అభిమన్యుడు పరిశీలించారు. అనంతరం రైతులతో పంటకు సంబంధించిన వివరాలను తెలుసుకొని జరిగిన రాష్ట్రాన్ని అంచనా వేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నష్టపోయిన రైతులకు పరిహారం అందేలా చేస్తావని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ టెక్నికల్ రవికుమార్ ఏవో టెక్నికల్ దీపగానం మండల వ్యవసాయ శాఖ అధికారి ఏఈఓ అరుణ గ్రామ రైతుబంధు కోఆర్డినేట్ ప్రవీణ్ రైతులు పాల్గొన్నారు..



## కోతకు గురైన ప్రధాన రహదారి

**ఆళ్లపల్లి, మార్చి 21 (మనం న్యూస్) :** మండల కేంద్రం నుండి కొత్తగూడెం వెళ్లే ప్రధాన రహదారి తిర్లాపురం సమీపంలో వరదల వల్ల కోతకి గురి అవుతుండడంతో ప్రయాణికులు మండల ప్రజలు ఆందోళన చెందుతున్నారు, అటుగా వెళ్లే ప్రయాణికులు ఆదిమరిస్తే గుంతలో పడి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని గ్రామస్తులు అంటున్నారు, ఈ ప్రధాన రహదారి గుండా ప్రతిరోజు వందల సంఖ్యలో వాహనల ద్వారా ప్రయాణికులు ప్రయాణాలు సాగిస్తుంటారని రహదారి కోతకు గురి అయ్యి ప్రమాదకరంగా మారుతుందని పూర్తిగా కోతకు గురై రాకపోకలు నిలిచిపోయి ప్రమాదాలు జరగక ముందే సంబంధిత అధికారులు గుంతలను పూడ్చి ప్రమాదాలు జరగకుండా చూడాలని వాహనదారులు ప్రజలు కోరుతున్నారు.

## 24న సీతారాంపురంలో అత్యవసర ప్రత్యేక పీసా గ్రామ సభ



**ములకలపల్లి, మార్చి 21 (మనం న్యూస్) :** అత్యవసర ప్రత్యేక పీసా గ్రామ సభ ఏర్పాటు కోరుతూ మండల పరిధిలోని సీతారాంపురం గ్రామ పంచాయతీలో మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సీతారామపురం పంచాయతీ లో ఈ నెల 24 వ తేదీన జరగ బోయే ఈ గ్రామ సభకు వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు సంబంధిత వివరాలతో ఈ గ్రామ సభ లో హాజరు కావాలని ఇది వరకే అందరికీ సమచారం నోటీస్ రూపంలో అందించడం జరిగింది అని ఈ సమావేశంలో తెలియచేసారు. ఈ గ్రామ సభ ముఖ్యంగా 3 అజెండా/అంశాలతో ఏర్పాటు చెయ్యటం జరుగుతుందని మొదటిది పుసుగుడెం రెవెన్యూ లో సర్వే నంబర్ 241 మరియు 229 లలో భూ అన్యాక్రాంతం, రికార్డ్ లు తారుమారు మరియు అక్రమ భూ బదలాయింపు లకు సంబంధించి ప్రజల సమక్షంలో పూర్తి స్థాయి విచారణ జరిపి సమగ్ర నివేదికకోసం. రెండవది పోలీస్ డిపార్ట్మెంట్ వారికి సంబంధించి సర్వే నంబర్ 241 లో నిరక్షాస్యులైన ఆదివాసీలపై పెట్టిన వివిధ అక్రమ కేసుల గురించి సమగ్ర సమాచారం కొరకు మరియు మూడవ అంశం 241 ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్న ఆదివాసుల కు సంబంధించి వారికి ఇంటి స్థలం కేటాయించాలి అనే విషయం పై ఈ గ్రామ సభ నిర్వహణ జరుగుతుంది అని షెడ్యూల్ ఏరియా ప్రాంతంలోని ఆదివాసుల యొక్క మనుగడ మరియు అభివృద్ధి కోసం ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక చట్టమైనటువంటి పీసా గ్రామసభ నిర్వహణ ద్వారా అనేక రకాల సమస్యలను పరిష్కారం కోసం భారత ప్రభుత్వం చేత 73వ రాజ్యాంగ సవరణ ద్వారా ఏర్పాటు చేసినటువంటి పీసా గ్రామ సభల ద్వారా ఆదివాసుల యొక్క సమస్యల కు సాధన కొరకు ఈ ప్రత్యేక చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి ఆదివాసుల యొక్క స్థితిగతులను అభివృద్ధి చేయవచ్చు అని, అందులో భాగంగానే ఈ గ్రామ సభ ఏర్పాటు చెయ్యటం జరుగుతుంది, అని పీసా గ్రామ సభ ఉపాధ్యక్షులు కోండ్రు పద్మ మరియు కార్యదర్శి పద్దం ప్రభాకర్ మరియు గ్రామ ప్రజలు యొక్క అందరి కోరిక మేర ఏజెన్సీ ప్రాంతాల్లో ఏజెన్సీ ప్రాంత చట్టాలను పటిష్టంగా అమలు చేసి ఆదివాసుల అభిరుద్ధుకి ప్రతి ఒక్కరూ పాటు పడాలని, అధికారులకు ఈ ప్రత్యేక గ్రామ సభ ఏర్పాటు కోసం పంపిన నోటీస్లలో కోరిన సమాచారం తీసుకొని తప్పని సరిగా హాజరు కావాలని సీతారాంపురం గ్రామ పంచాయతీ పీసా సభ్యులు కోరుతూ తెలియపరచడం జరిగింది



## మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన రేగా

**కరకగూడెం, మార్చి 21 (మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం సమత్ భట్టుపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు,రేగా కాంతారావు, తన స్వగృహమైన కుర్నవల్లి గ్రామంలో మున్సిపల్ అధికారులతో ప్రత్యేక సమావేశం మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో చేపట్టబోయే అభివృద్ధి పనుల గురించి సుదీర్ఘంగా చర్చించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ రూపురేఖలు మారనున్నాయని ప్రతి వార్డులోని అంతర్గత రోడ్లు డ్రైనేజీలు, వంటి నిర్మాణాలతో అభివృద్ధి పరచుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది అన్నారు, మణుగూరు మున్సిపాలిటీ ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మణుగూరు మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, ఏ ఈ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## జన చైతన్య యాత్ర కోసం మోటార్ సైకిల్ ర్యాలి

**మణుగూరు, మార్చి 21 (మనం న్యూస్) :** ప్రజా సంక్షేమం లౌకికవాదం రాజ్యాంగ పరిరక్షణ కొరకు దేశవ్యాప్త పిలుపులో భాగంగా రాష్ట్రస్థాయిలో జరుగుతున్న జనచైతన్య యాత్ర పాల్గొనేందుకు మణుగూరు నుండి మోటార్ సైకిల్ ర్యాలీ బయలుదేరింది మంగళవారం స్థానిక సిపిఎం కార్యాలయం వద్ద సీనియర్ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు జెండా ఊపి ప్రారంభించారు మార్చి 19 నుండి 21 వరకు భద్రాద్రి కొత్తగూడెంలో జన చైతన్య యాత్ర కొనసాగుతుంది అందులో భాగంగా మంగళవారం ఉదయం పినపాక నియోజకవర్గంలో సారపాకలో ప్రవేశిస్తుంది యాత్రకు స్వాగతం పలికేందుకు మణుగూరు నుండి వారి మోటార్ సైకిల్ ర్యాలీ సారపాక వరకు వెళ్ళింది సారపాక బూర్గంపాడు బంజారా పాల్వంచ కొత్తగూడం వరకు రెండు బహిరంగ సభలో పాల్గొంటారని నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు లెనిన్ బాబు ప్రసాద్ ఉప్పతల నరసింహారావు మాచరపు లక్ష్మణరావు మడి నరసింహారావు సత్ర పల్లి సాంబశివరావు అధిక సంఖ్యలో సిఐటియు సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి



**ఏన్కూరు, మార్చి 21 (మనం న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ మండల స్థాయి ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు బాణోత్ సురేష్ నాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సురేష్ మాట్లాడుతూ.. రాష్ట్ర ఐటీ మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు మండల స్థాయి ఆత్మీయ సమ్మేళనాలను నిర్వహించాలన్న సూచన మేరకు వైరా నియోజకవర్గ శాసనసభ్యులు లావుడ్యా రాములు నాయక్ ఆదేశాలతో మార్చి 27న స్థానిక ఠాగూర్ ఫంక్షన్ హాల్ నందు బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయడం జరిగిందని, మండలంలోని బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, రైతు సమితి అధ్యక్షులు మేడా ధర్మారావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భూక్యా లాలు నాయక్, భూక్య బాలాజి, బాణోత్ శ్రీకాంత్, గుగులోత్ ప్రసాద్, యూత్ ప్రెసిడెంట్ షేక్ బాజీ, భూక్యా చందులాల్ నాయక్, కట్టా సత్యనారాయణ, భూక్యా వినోద్ కుమార్, భూక్యా ధర్మా నాయక్, ఈవూరి సైదులు, గుగులోత్ ఈశ్వర్ నాయక్, భూక్యా రామా, తడికమళ్ళ సాయి, భూక్యా బాలక్రిష్ణ, బాణోత్ వినోద్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో బిజెపిని అడుగు పెట్టనివ్వం

## – సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**కొత్తగూడెం/జూలూరుపాడు, మార్చి 21 (మనం ప్రతినిధి) :** సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకత్వం చేపట్టిన జనచైతన్య యాత్ర ఈరోజు జూలూరుపాడు మండలం చేరుకుంది. జూలూరుపాడు మండలంలో సుమారు 500 ద్విచక్ర వాహనాలతో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మండల కేంద్రంలో ఓపెన్ టాప్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ జూలూరుపాడు మండల కార్యదర్శి యాస నరేష్ అధ్యక్ష వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ, కేంద్రంలో అధికారంలో బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం చేయడమే లక్ష్యంగా యాత్ర కొనసాగిస్తున్నామని అన్నారు. బిజెపి ప్రభుత్వం తెలంగాణలో వస్తే తెలంగాణ రాష్ట్రంలో మత చిచ్చులు పెడుతుందని కుల చిచ్చులు పెడుతుందని ఆరోపించారు. కేంద్రం తీసుకొచ్చిన నూతన విద్యా విధానం ద్వారా లేదా మధ్యతరగతి విద్యార్థులకు విద్య అందని ద్రాక్ష లాగా మారుతుందని అన్నారు. ఇలాంటి విద్యా విధానాల ద్వారా 60 సంవత్సరాలు వెనుకకుపోవాల్సి వస్తుందని అన్నారు. అధికారంలోకి వచ్చినప్పుడు రెండు కోట్ల



ఉద్యోగాలు ఇస్తానని నరేంద్ర మోడీ హామీనిచ్చారని, ఇంతవరకు ఉద్యోగాలు లేవని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపిని అడుగుపెట్టనివ్వకపోవడమే లక్ష్యంగా యాత్ర సాగిస్తుందని అన్నారు. ఇలాంటి మతచించు పార్టీంచారు ఈ కార్యక్రమంలో యాత్ర రథసారధి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ సీనియర్ రాష్ట్ర నాయకులు కాసాని ఐలయ్య, లకావత్ శీను, యాస నరేష్, వల్లమల చందర్ రావు, బానోతు మధు, వందలాదిమంది జనం పాల్గొన్నారు.

# మహిళా సాధికారతలో సెర్ప్ పాత్ర ఎంతో కీలకం

## – ప్రభుత్వ విప్ రేగా..

**కరకగూడెం, మార్చి 21 (మనం న్యూస్):** జీవో నెంబర్ 11ను విడుదల చేస్తూ సెర్ప్ ఉద్యోగులకు కొత్త పేస్కేల్ ఉద్యోగులతో కలిసి సీఎం కేసీఆర్,చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ,రేగా కాంతారావు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం సమత్ భట్టుపల్లి గ్రామం లోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు,రేగా కాంతారావుని వారి స్వగృహమైన కుర్నవల్లి గ్రామంలో సెర్ప్ ఉద్యోగుల వేతనాలను పెంచడంతో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛ అందజేసిన సెర్ప్ ఉద్యోగులు, అనంతరం సెర్ప్ ఉద్యోగుల కృషిని ప్రభుత్వం గుర్తించినందున ఉద్యోగులకు జీవో నెంబర్ 11 వర్తింపచేస్తూ పే స్కేలు అమలు చేసినందుకు సీఎం కెసిఆర్ చిత్రపటానికి ఉద్యోగులతో కలిసి క్షీరాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.25 ఏళ్లుగా రాష్ట్రవ్యాప్తంగా 3974 మంది తాత్కాలిక సెర్ప్ ఉద్యోగులు గా ఎనలేని సేవలు అందిస్తున్నార వారన్నారు, వీరిలో 46 లక్షల మంది మహిళలకు ప్రాతినిధ్యం వహిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి పాటుపడుతున్నారు అన్నారు వీరి సేవలను గుర్తించి సీఎం కేసీఆర్ ,స్థానికులంగా స్పందించి చిరకాల



కోరికను తీర్చి వారి కుటుంబాలలో వెలుగులో నింపారన్నారు, ఉద్యోగులంతా మరింత ఉత్సాహంతో పేదరిక నిర్మూలనకు మహిళా అభ్యున్నతికి కృషి చేయాలన్నారు, సీఎం కేసీఆర్,ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగులకు దేశంలోనే ఉత్తమమైన వేతనాలు అందజేస్తున్నారు,ఈ కార్యక్రమంలో కరకగూడెం ఎంపీపీ రేగా కాళిక, సెర్ప్ జేఏసి నాయకులు బచ్చలకూరి ప్రసాద్,మడిపల్లి నాగార్జున రావు,గుజ్జుల రాధా రెడ్డి,త్రిగుణ, మురళి, గిరి బాబు,ఆహ్మాదుల్లా, ఝాన్సీ,శోభా, లక్ష్మి కాంత, సత్యనారాయణ, రాంకుమార్, రమేష్ , కళావతి తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఇల్లందు ఏరియాలో సింగరేణి కార్పొరేట్ డైరెక్టర్లు పర్యటన

## – కార్మిక సమస్యలను వివరించిన టీబీజీకేఎస్ కార్మిక సంఘం

**ఇల్లందు, మార్చి 21 (మనం న్యూస్) :** ఇల్లందు ఏరియా లో సింగరేణి కార్పోరేట్ డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎన్ వి కే. శ్రీనివాస్, డైరెక్టర్ (పి.పి) జి. వెంకటేశ్వర రెడ్డి పర్యటించారు. ఏరియాలోని జెకె ఉపతల కోయగూడెం ఉపతల గని వ్యూపాయింట్నుండి గనిలో పని ప్రదేశాలను పరిశీలించారు. అన0తరం 2022–23 ఆర్థిక సంవత్సరానికి సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాన్ని గడువులోపే సాధించినందుకు ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలెంరాజు ను అధికారులను ఉద్యోగులను అభినంధి0చారు .బొగ్గు ఉత్పత్తిలో ఇల్లందు ఏరియా రికార్డ్. లను అలాగే కొనసాగించాలని, రాబోయే ఆర్థిక సంవత్సర(2023–24) లక్ష్యాన్ని అధిగ మించడానికి ప్రణాళికలను ఇప్పటి నుండే తయారుచేసి వాటిని అమలు చేయాలనీ,యంత్రాల పని గంటలను పూర్తిగా ఉపయోగించాలని, రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధి0చి సంస్థ పురోగతికిపాటుపడాలని,అధికారులకు తగు సలహాలు సూచనలు చేశారు.కార్యక్రమంలో ఎస్ ఓటు జీఎం మల్లారపు మల్లయ్య, ఏజీఎం (ఇయం) జి. ప్రభాకర్ రావు, ప్రాజెక్ట్ ఆఫీసర్ బొల్లం వెంకటేశ్వర్లు, ప్రహలాద్, గని మేనేజర్ పూర్ణ చందర్, సౌరబ్ సుమన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ చిన్నయ్య,శివ శంకర్, సెక్యూరిటీ అధికారి అంజి రెడ్డి,ఇతర అధికారులు పాల్గొన్నారు.. సింగరేణి కార్పోరేట్ డైరెక్టర్ల ను కలిసి ఇల్లందు కార్మిక సమస్యలు వివరించిన టీబీజీకేఎస్



నాయకులు. ఇల్లందులో పర్యటించిన సింగరేణి కార్పోరేట్ ప్రాజెక్ట్ ప్లానింగ్ డైరెక్టర్ వేంకటేశ్వర రెడ్డి , డైరెక్టర్ (ఆపరేషన్స్) శ్రీనివాస ను టీబీజీకేఎస్ వైస్ ప్రసిడెంట్ ఎస్.రంగనాథ్ కలిసి కొత్త గా ఏర్పాటు అయ్యే జెకెఓసి ఎక్స్ టేన్షన్ ప్రాజెక్ట్ ను ఇప్పుడు నడుస్తున్న విధానంలోనే కోల్ సింగరేణి కార్మికుల ద్వారా తీపించాలనీ విజ్ఞప్తి చేశారు. ఇల్లందు కార్మికులు ఎంతో నైపుణ్యంతో సింగరేణి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను ప్రమాద రహితంగా సాధిస్తున్నారని ఈ సందర్భంగా ఇల్లందు ఏరియా కార్మికులకు గిఫ్ట్ ఇవ్వాలని కోరారు. దానికి డైరెక్టర్లు పరిశీలించి తగు చర్యలు తేకుంటామని తెలిపారని రంగనాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు బోల,రామా రావు, చంద్రశేఖర్ పాల్గొన్నారు....

# గోవిందపురం అంగన్వాడి సెంటర్లో అక్వాడ్ కార్యక్రమం

**బోనకల్, మార్చి 21 (మనం న్యూస్) :** మండలంలో గోవిందపురం ఎల్ గ్రామంలో 2 వ సెంటర్ అంగనవాడి కేంద్రంలో మంగళవారం పోశం పక్వాడ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో మిల్లెట్స్ సిరి ధాన్యాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ కమలాప్రియ మాట్లాడుతూ మల్టీన్స్ తీసుకోవడం వలన కలిగే ప్రయోజనాలు వివరించారు దీనిలో భాగంగా వంటల పోటీలు నిర్వహించారు నితిల్స్ ఆహారంలో భాగంగా తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని చెప్పడం గర్భిణీ స్త్రీలకు తెలియజేయడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో ఏ సిడిపిఓ



కమల ప్రియా సూపర్వైజర్ రమాదేవి అంగన్వాడి టీచర్స్ కళ్యాణపు రాణి వార్డ్ మెంబర్స్ రుక్మిణి వెల్ఫేర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీవో దృష్టికి రైతుల సమస్యలు

## – జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్

**సత్తుపల్లి, మార్చి 21 (మనం న్యూస్) :** స్థానిక కల్లూరు పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో వివిధ మండలాలకు చెందిన రైతుల భూమి సమస్యలను ఆర్డిఓ సూర్యనారాయణ దృష్టికి తీసుకువెళ్లి ఆ రైతుల సమస్యలను తక్షణమే



పరిష్కారం చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ కోరారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, నియోజకవర్గ వ్యాప్తంగా చాలామంది రైతులు భూములకు సంబంధించిన సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తున్నారని వారికి త్వరితగతిన సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రయత్నం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గం అధ్యక్షులు దుస్సా వెంకటేశ్వర్లు కల్లూరు పట్టణ అధ్యక్షులు బొడ్డు కృష్ణ నాయకులు ఆకుల ప్రసాద్,యువజన విభాగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బెజవాడ సాయి శేషు,విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు........

# అన్నారం అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమం

**మణుగూరు, మార్చి 21 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని అన్నారం గ్రామంలో అంగన్వాడి కేంద్రం నందు పోషణ పక్వాడ లో భాగంగా



మంగళవారం నాడు భార్య భర్తల కు వంటల పోటీ మిల్లెట్స్ గురించి నిర్వహించడం అయినది దీనిలో భాగంగా మిల్లెట్స్ గురించి అవగాహన రోగ నిరోధక శక్తిని పెంచుతుందని దేహాన్ని శుద్ధి చేస్తాయని పీచు పదార్థాలు పిండి పదార్థాలు ప్రోటీన్స్ వలన ఆరోగ్యంగా ఉంటారని అవగాహన కల్పించడం అయినది తల్లులు గర్భిణీ స్త్రీలు వారి అనుభవాలు కూడా చెప్పారు ఈ కార్యక్రమంలో వారికి బహుమతులు కూడా ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎడబ్ల్యూటి సిహెచ్ కళావతి, శ్రావణి ,వెంకటమ్మ ఆయా పి . జయమ్మ, ఏఎన్ఎం. వెంకటలక్ష్మి అలివేలు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను పరిశీలించిన అదనపు కలెక్టర్

**బోనకల్, మార్చి 21 (మనం న్యూస్) :** మండలంలోని లక్ష్మీపురం, గార్లపాడు, రామాపురం గ్రామాలలో ఈదురు గాలులు మరియు అకాల వర్షం వలన దెబ్బతిన్న మొక్కజొన్న పంటను పరిశీలించారు. పంట నష్టం నివేదికను ప్రభుత్వానికి పంపిస్తాము అని రైతులకి తెలియజేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎమ్. విజయనిర్మల , తహశీల్దార్ యెస్.



శ్వేతా , మండల వ్యవసాయ అధికారి ఏ. శరత్ బాబు , గిర్దావర్ జి.సత్యనారాయణ , మండల రైతు బంధు సమితి అధ్యక్షులు వేమూరి ప్రసాద్ వ్యవసాయ విస్తరణ అధికారి బి. శ్రీకాంత్, సర్పంచులు గోవిందాపురం ఎల్ ఉమ్మనేని. బాబు , ఉప సర్పంచ్ లక్ష్మీపురం జి. ఉమ, గ్రామ రైతు బంధు సమితి అధ్యక్షులు కేతినేని సత్యనారాయణ గార్లపాడు, వెనిగెళ్ళ మురళి లక్ష్మీపురం, గార్లపాడు ఎంపిటిసి ముక్కపాటి అప్పారావు మరియు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు..

## టీబీ అవగాహన పోస్టర్‌ల పంపిణి



**మధిర, మార్చి 21 (మనం న్యూస్):** పిహెచ్సి దెందుకూరులో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరపున జిల్లా క్షయ నివారణ సంస్థ ద్వారా మాస్ మీడియా విభాగం నుండి పంపిన ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా గ్రామల్లో పట్టణం లో ప్రజలు పారా మెడికల్ సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ టీబీ వ్యాధిపై అవగాహన పరచటానికి ప్రతి సబ్ సెంటర్ సిబ్బందికీ పిహెచ్సి వైద్యులు డా. పృధ్వీ ఆధ్వర్యంలో పంపిణి చేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 24న ప్రపంచక్షయ వ్యాధి నివారణ దినోత్సవం పురస్కరించుకొని ప్రతి జన సమూహాప్రాంతంలో క్షయ వ్యాది పై అవగాహన పరచాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ గోలి రమాదేవి, హెచ్ఇఒ సనప గోవింద్, టీబీ నోడల్ పర్సన్ లంకా కొండ య్య, హెల్త్ విజిటర్ బి కౌసెల్య , టీబీ ట్రీట్మెంట్ సూపర్ వైజర్ సందీప్, ల్యాబ్ సూపర్ వైజర్ శివ ,పిహెచ్సి స్టాఫ్ ల్యాబ్ టెక్నీషియన్, నరేంద్ర ఫార్మసీస్టు వీనిలా, స్టాఫ్ నర్స్ బృందం రజిని, అనూష , సృజన ఎఎన్ఎమ్ లు రాజేశ్వరి , అరుణ తదితరులు పాల్గొన్నారు.

## రైలు కిందపడి వృద్ధుడు ఆత్మహత్య



**మధిర, మార్చి 21 (మనం న్యూస్):** మధిర మండలం పరిధిలోని దెందుకూరు రైల్వే టీవీ అండర్ బ్రిడ్జి వద్ద తోండల గోపవరం గ్రామానికి చెందిన కొలకలూరు వెంకటేశ్వర్లు (60) మంగళవారం శ్రద్ధ సేతు ఎక్స్ ప్రెస్ రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న జిఆర్పి ఎస్ఐ పి.భాస్కర్ ఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**మధిర, మార్చి 21 (మనం న్యూస్):** మధిర మండల పరిధిలోని మాటూరుపేట గ్రామంలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు సిఫార్సుతో మంజూరైన చెక్కులను 50 వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను టిఆర్ఎస్ నాయకులు మంగళవారంలబ్దిదారులకు పంపిణీ చేశారు.ఈ పంపిణీ కార్యక్రమంలో తోట రామారావు, గడ్డం కోటేశ్వరరావు, ముదిగొండ వెంకట నరసయ్య, మందడపు రమేష్, తోట విష్ణు, చెరుకుపల్లి పాపారావు, దురశాల వెంకటేశ్వరరావు, తాటికొండ కమలాకర్, దనిశెట్టి మురళి ఉన్నారు.

## సంఘ విద్రోహ శక్తులకు సహకరించవద్దు.

### – చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

### – ఎస్ఐ నాగుల్ మీరా ఖాన్



**పినపాక, మార్చి 21 (మనం న్యూస్) :** సంఘవిద్రోహ శక్తులకు సహకరించరాదని ఈ బయ్యారం ఎస్ఐ నాగుల్ మీరా ఖాన్ అన్నారు. మండలం లోని మారుమూల ఏజెన్సీ గ్రామాలైన ఎర్రగుంట, సుందరయ్య నగర్ ఆదివాసి గ్రామాలలో పోలిసింగ్ లో భాగంగా ఆదివాసి గ్రామాలను సందర్శించారు. ఆదివాసి గ్రామాల్లోని చిరు వ్యాపారులను, యువకులను కలిసి వారి మంచి చెడ్డలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఏజెన్సీలోని ఆదివాసీలు యువత బాగా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం పోలీస్ శాఖ , వివిధ శాఖలలో ఉపాధి ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల అయ్యాయని ఆదివాసి గిరిజన యువత అందిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని బాగుపడాలన్నారు. కాలం చెల్లిన సాంప్రదాయాలతో మావోయిస్టు పార్టీ ఏజెన్సీ అభివృద్ధికి ఆటంకంగా మారిందని తెలిపారు. ఎట్టి పరిస్థితిలోనూ మావోయిస్టు పార్టీ ఏ విప్లవ గ్రూపుల కైనా సహకరించొద్దని, సహకరిస్తే ఎంతటి వారైనా చట్టరీత్యా శిక్షార్హులౌతారని, జీవితాలు ఆగమైపోతాయని తెలిపారు. ఏజెన్సీలోని ఆదివాసీలకు ఎలాంటి అవసరాలైన, స్టడీ మెటీరియల్ అయినా పోలీస్ శాఖ నుండి ఎల్లప్పుడు సహాయ సహకారాలు అందుతాయన్నారు. మీకు ఇలాంటి సమస్యలున్న మా దృష్టికి తీసుకువస్తే వివిధ శాఖల అధికారులతో సమన్వయపరిచి మీకు న్యాయం జరిగేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ దిలీప్ కుమార్, పోలీస్ సిబ్బంది, టీఎస్పీఎస్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## 25,26,27 తేదీలలో మంచిర్యాలలో ఐఎఫ్‌టియు 9వ మహాసభ



**ఇల్లందు, మార్చి 21 (మనం న్యూస్) :** ఇల్లందు ఐఎఫ్టియు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఐ ఎఫ్ టి యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తోడేటి నాగేశ్వరరావు, కుక్కు సారంగపాణి, నారాటి వెంకటేశ్వర్లు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ఇల్లెందులో ఐఎఫ్టియు కార్యాలయం ముందు, ముకుందాపురం క్యాంపు,పోలారం సెంటర్లలో ఈనెల 25 26 27 తేదీలలో నిర్వహించుకోబోయే రాష్ట్ర మహాసభ పోస్టర్లను ఆవిష్కరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఈ మహాసభలో చర్చించడంతో పాటు గత పోరాటాలను సమీక్షించుకొని భవిష్యత్తు పోరాట కర్తవ్యాలను రూపొందించడం జరుగుతుందని అన్నారు. మార్చి 25న మంచిర్యాల జిల్లా కేంద్రంలో భారీ కార్మిక ప్రదర్శన,బహిరంగ సభ జరుగుతుందని 26,27 తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక కాబడిన ప్రతినిధులతో మహాసభ జరుగుతుందని అన్నారు.ఈ బహిరంగ సభకు, మహాసభకు ప్రొఫెసర్ హరగోపాల్, టిపిటిఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు కే. నారాయణ,సీనియర్ జర్నలిస్ట్ ఎండి.మునీర్, సామాజిక కార్యకర్త గురజాల రవీందర్రావు, ఏఐకేఎంఎస్ జాతీయ అధ్యక్షులు వేములపల్లి వెంకట్రామయ్య,ఐ ఎఫ్ టి యు జాతీయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు అపర్ణ, బి.ప్రదీప్,జాతీయ కార్యదర్శి పోటు ప్రసాద్,తదితరులు హాజరై ప్రసంగిస్తారని తెలిపారు.ఈ ప్రచార కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు జటంగి వెంకన్న,పందిర్లపల్లి వీరన్న,రామిశెట్టి నరసింహారావు, తొగర సామెల్,ఆదేర్ల అంజయ్య,డి. నూనెశ్వరరావు, తొండల సర్వయ్య, పూణేం లక్ష్మణ్, మోరేవెంకటేశ్వర్లు,పి. రమేష్, ఎన్. రామారావు,అష్రాఫ్ పాష,ఐలు ఉప్పలయ్య, గంగారపు కోటయ్య, ఏనూతుల నరసింహారావు, జయరాం సురేష్,గార్ల రాములు,దారావత్ చందు, తోలెం కృష్ణ, తోలెం నరేష్, పం దిర్లపల్లి పుల్లయ్య,పందిర్లపల్లి వెంకన్న, పం దిర్లపల్లి చిన్న శ్రీను,పెద్ద శ్రీను, శ్రీరామ్ యాకస్వామి,తేలే పెద్దబాబు,భీముడు పాల్గొన్నారు..

## పంట నష్టపోయిన రైతులకు మనోధైర్యాన్ని కల్పించండి

### – సిపిఐ ఎంఎల్ ప్రజాపందా అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం



**ఇల్లందు, మార్చి 21 (మనం న్యూస్) :** సిపిఐ ఎంఎల్ ప్రజాపంద నాయకులు నాయిని రాజు. సిపిఎంఎల్ ప్రజాబంద ఇల్లందు మండల కార్యదర్శి పూణే కుమార్. అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బుర్ర వెంకన్న. ఆధ్వర్యంలో మంగళవారం ఇల్లందు పట్టణ గ్రామీణ ప్రాంతాలలోని రైతులు ఇల్లందు ఫారెస్ట్ గ్రౌండ్ కు చేరుకొని ఫారెస్ట్ గ్రౌండ్ నుంచి అగ్రికల్చర్ ఆఫీసర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించినారు. అనంతరం అగ్రికల్చర్ కార్యాలయం ముందు గంటసేపు ధర్నా నిర్వహించిన అనంతరం అగ్రికల్చర్ ఆఫీసర్ అందుబాటులో లేకపోవడంతో కార్యాలయంలో ఉన్న అధికారికి పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా నాయకులు నాయిని రాజు, సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా ఇల్లందు మండల కార్యదర్శి పూనెం కుమార్ అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బుర్ర వెంకన్న మాట్లాడుతూ గత మూడు రోజులుగా తీవ్రమైన గాలి వడగండ్లతో కూడిన భారీ రాళ్ల వర్షం పడడంతో ఇల్లందు ఏజెన్సీ ఎరిధిలో మొక్కజొన్న, మామిడి, మిర్చి కూరగాయ ఎంటలు, పెసర మినుములు, టమాటా,వరి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని పంట నష్టపోయిన రైతును ప్రభుత్వం వారు నష్టపరిహారం చెల్లించి ఆదుకునే విధంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రైవేటు వ్యాపారస్తుల వద్ద తెచ్చుకున్న పెట్టుబడులు అప్పుల కుప్పగా మారి రైతాంగం నడ్డి విరిగే ప్రమాదకర పరిస్థితుల్లో ఇప్పుడు ప్రభుత్వం రైతులను ఆదుకోకపోతే రైతు ఆత్మహత్యలు జరిగే ప్రమాదకర పరిస్థితి ఉందని తక్షణమే పంట నష్టం సర్వే నిర్వహించి వారిని ఆదుకోవాలని వారు కోరారు. కౌలు రైతులు తోడు వ్యవసాయం చేసే రైతులకు కూడా పంట నష్ట పరిహారం వర్తింప చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తక్షణమే వ్యవసాయ అధికారులు ప్రభుత్వ అధికారులు గ్రామాలకు తరలివెళ్లి సమగ్రంగా పంట నష్టం అంచనా వేసి పంట నష్టపరిహారం రైతులకు అందే విధంగా చర్యలు చేపట్టాలని వారు అన్నారు. పంట నష్టపోయిన రైతులకు మొక్కజొన్న 30000/- రూ॰లు,మిర్చి లక్ష రూ॰లు,మామిడి లక్ష 50 వేల రూ॰లు కూరగాయ పంటలు లక్ష రూపాయలు ఎకరాకు నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రభుత్వ కార్యాలయాలను దిబ్బందం చేయాల్సి ఉంటుందని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొమరారం ఎంపీటీసీ అజ్మీర బిచ్చ, పిఎసిఎస్ మాజీ చైర్మన్ ఆవుల కిరణ్, పి డి యస్ యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కాంపాటి పృథ్వీ,ప్రజాపంథాడివిజన్నాయకులుయదళ్ళపల్లి,సావిత్రి,శ్రీరామ్ కోటయ్య, ఇల్లందు మండల నాయకులు ఇర్ప లక్ష్మన్న, భానోతులస్కర్,రామ్మూర్తి,కల్తి వెంకన్న,బుర్ర రాఘవులు,బుర్ర లక్ష్మయ్య,కోరం ముత్తక్క,గుగులోత్ శంకర్,చాందావత్ కిషన్, దారావత్ దేవ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు

### – ప్రత్యేక పూజలు, సేవా కార్యక్రమాలు నిర్వహించిన యువనేత బీపీ నాయక్



**బోనకల్, మార్చ్ 21 (మనం న్యూస్) :** మాజీ శాసనమండలి సభ్యులు, బిజెపి తమిళనాడు రాష్ట్ర సహా ఇంచార్జ్, బిజెపి తెలంగాణ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు, భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు పెద్దలు శ్రీ మాన్ పొంగులేటి సుధాకర్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని శ్రీ షిరిడి సాయిబాబా, శ్రీ నవదుర్గా మాత మందిరంలో వారి ఆయురారోగ్యాలను, ప్రశాంతతను, వారి విజయాన్ని ఆకాంక్షిస్తూ వైరా నియోజకవర్గ నాయకులు, రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ బీపీ నాయక్. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతి నిలయంలో లోని మానసిక వికలాంగులైన బాలబాలికలకు పండ్లను, తిను పదార్థాలను అందజేశారు. శాంతి నిలయం నిర్వాహకురాలు ప్రముఖ ₹సేవామూర్తి అల్ఫి సిస్టర్ తో మాట్లాడుతూ క్రిస్టియన్ మిషనరీస్ పట్ల నరేంద్ర మోడీకి వివక్షత లేదని, ఎన్నో సేవా సంస్థలకు చేయూతనిస్తూ చేదోడు వాదోడుగా నిలుస్తున్నారని తెలిపారు. శాంతి నిలయానికి కూడా బాసటగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వీరపనేని అప్పారావు, జంపాల రవి, తాళ్లూరి సురేష్, కాలసాని పరుశురాం, మరీదు పరశురాముడు, యువకులు భూక్యా రమేష్ నాయక్, భూక్యా సైదులు, బాదావత్ సూర్య నాయక్, గుగులోత్ దుర్గ ప్రసాద్, గుగులోత్ ధనుష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల సమస్యల సాధనకై సన్నాహక సమావేశం




**పాల్వంచ టౌన్, మార్చి 21 (మనం న్యూస్) :** పాల్వంచ లోనని కేటీపీఎస్ విద్యుత్ కేంద్రంలో పనిచేస్తున్న విద్యుత్ కార్మికులు తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల సమస్యల సాధనకై సన్నాసి సమావేశాన్ని ఏర్పాటు చేసామని అన్నారు.ఈ సమావేశంలో అన్ని యూనియన్ల సంఘ ముఖ్య నాయకులు పాల్గొని ప్రసంగిస్తూ విద్యుత్ కార్మికులు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న పిఆర్సి నేటి వరకు ప్రకటించక పోవడంతో.తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ టీఎస్ పీఈ జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం కొనసాగిస్తామని అన్నారు. దేశంలో ఎక్కడా లేనంతగా ఒక తెలంగాణ రాష్ట్రంలోనే విద్యుత్ కి ఎలాంటి అంతరాయం లేకుండా కష్టపడుతూ నడుపుతున్నామని,ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బొగ్గులో బొగ్గయి. అందులో నుండి వెలుపడే బూడిదను పీలుస్తూ ప్రమాదాల బారిన పడుతు పనిచేస్తున్నప్పటికీ నేటి వరకు పిఆర్సి అమలు చేయకపోవడం చాలా దురదృష్టకరమని అన్నారు 31-3- 2002 తో పిఆర్సి గడువు ముగిసిందని.1-4-2022 నుండి అమలు కావలసిన పియర్సి నేటికీ అమలుకు నోచుకోకపోవడం చాలా బాధాకరమని అన్నారు. జెన్కోలో ఉద్యోగులుగానని కార్మికులుగాని అధికారులుగానని ఇంజనీర్స్ గాని 24 గంటలు కష్టపడుతున్నామని.డ్యూటీ కి వస్తే మరల తిరిగి ఇంటికి వెళ్తామో లేదో తెలియని పరిస్థితిలో ఈరోజు విద్యుత్ శాఖలో పనిచేస్తున్న పరిస్థితి ఉంది. జెన్కో సిఎండి దేవులపల్లి ప్రభాకర్ రావు జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో మాకు పిఆర్సి ప్రకటించాలి,అన్ని సౌకర్యాలు కల్పించాలి అని అడిగామని దానికి వారు సంస్థ యొక్క ఆర్థిక పరిస్థితులు బాగాలేవు అందుకుగాను దీనిని ఒక సంవత్సరం పాటు పొడగించుకుందామని,దానికి అందరూ సహకరించాలని చెప్పారని అన్నారు. దానికి మేము తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ కేంద్రంలో కనురెప్ప వాల్చకుండా కాంతులను ఇస్తూ 24 గంటలు కష్టపడుతున్నాము మాకు కచ్చితంగా అన్ని సౌకర్యాలతో పాటు నాలుగు సంవత్సరాలకు ఒకసారి పిఆర్సిని ప్రకటించాల్సిందే అని అన్ని సంఘాల యూనియన్ నాయకులు ముక్తకంఠంతో చెప్పామని అన్నారు.ఈరోజు దేశంలో ఎక్కడలేని విధంగా 24 గంటలు కరెంటు ఇచ్చేందుకు కష్టపడుతున్నాం కాబట్టి దానివల్ల పని భారం పెరిగిందికనుక. మనకు కూడా కష్టానికి తగ్గ ఫలితం కావాల్సిందే అని ఆ దిశగా దశల వారి పోరాటం చేయాలని తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ యూనియన్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలోనే 24 కార్మిక సంఘాలతో కలిసి ఈ నెల 24న. హైదరాబాద్ విద్యుత్ చోద ముట్టడి కార్యక్రమం చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో హెచ్- 142 యూనియన్ నాయకులు కేవీ రామారావు,1535 యూనియన్ నాయకులు వజీర్.యూనియన్ నాయకులు ,ఉద్యోగులు ఇంజనీర్స్, అధికారులు,కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా న్యూఇరా 28వ వార్షికోత్సవం







**ఖమ్మం ఎడ్యుకేషన్, మార్చి 21(మనం న్యూస్) :** స్థానిక న్యూఇరా పాఠశాలలో 28వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం రాత్రి పాఠశాల ప్రాంగణంలో చిన్నారుల కేరింతలు, ఆటపాటలతో సందడిగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా తెలంగాణ సాహిత్య అకాడమి ఛైర్మన్ జులూరి గౌరి శంకర్, కలెక్టర్ వి.పి.గౌతమ్, డిఇఓ సోమ శేఖర్ శర్మ హాజరయ్యారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేలా లక్ష్యసాధనకు కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. విద్యార్థులు ప్రదర్శించిన కళాప్రదర్శనలు ఆకట్టుకున్నాయని, ఇదే రీతిలో చదువులో కూడా రాణించాలని విద్యార్థులకు సూచించారు. వివిధ కళలలో ప్రతిభ కనబరచిన విద్యార్ధులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం అతిధులను సన్మానించారు. పాఠశాల ఛైర్మన్ ఐ.వి.రమణారావు, డైరెక్టర్ డా॥పి.భూమేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఉండాలని, విలువలతో కూడిన విద్య ప్రతి విద్యార్థికి అవసరమని అన్నారు. ప్రతి విద్యార్థిపై పర్యవేక్షణ ఉండుందని, కేవలం చదువే కాక క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు,ప్రాజెక్టు బేసడ్ లర్నింగ్ లాంటి అనేక అంశాల మీద కూడ పాఠశాల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం గమనార్హం అని పేర్కొన్నారు. జూనియర్ స్థాయి నుండి హైస్కూల్ వరకు విద్యార్థులు ప్రదర్శించిన అనేక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.






# కార్బోరహిత మామిడి పండ్ల మేళాను సందర్శించిన ఉద్యానవన, పట్టు పరిశ్రమ అధికారి అనసూయ

**ఖమ్మం, మార్చి 21(మనం న్యూస్) :** ఖమ్మం నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ప్రాంతంలో మంగళవారం నుండి కార్బోరహిత మామిడి పండ్ల అమ్మకాలను నిర్వహించారు. ఈ కార్బోరహిత మామిడి పండ్ల మేళను ఉద్యానవన , పట్టు పరిశ్రమ అధికారి అనసూయ సందర్శించి పరిశీలించారు . ఈ సందర్భంగా ఉత్తమ రైతు బాణోత్ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ గత 11 సంవత్సరాల నుండి నగర ప్రజలకు ఎటువంటి రసాయన పదార్థాలు వాడకుండా కార్బోరహిత మామిడి పండ్లను అందిస్తున్నామని తెలిపారు . ఈసారి మార్కెట్లోకి చిన్న రసాలు , పెద్ద రసాలు మరియు బంగినపల్లి మామిడి పండ్ల వచ్చాయని సుమారుగా 80 రూపాయల నుండి 100 రూపాయలు వరకు ధరలు ఉన్నాయని పేర్కొన్నారు . ఉగాది సందర్భంగా ఉగాది పచ్చడ కొరకు పుల్లటి మామిడి కాయ ఒకటి ఉచితంగా ఇస్తారని పేర్కొన్నారు . గాంధీ చౌక్ మద్ది బాబు కాంప్లెక్స్ పక్కన కూడా ఈ అమ్మకాలు ఉన్నాయని అన్నారు . వివరాలకు ఈ క్రింది నెంబర్ 9908848371 , 9676828365 సంప్రదించగలరు .

# జన చైతన్య యాత్రకు బీఆర్ఎస్ సంఘీభావం



**సుజాతనగర్, మార్చి 21(మనం న్యూస్) :** సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన జన చైతన్య యాత్ర మంగళవారం సుజాతనగర్ మండల కేంద్రానికి చేరుకుంది. మండలంలోని మంగపేట వద్ద నుండి బైక్ ర్యాలీతో సిపిఎం పార్టీ శ్రేణులు స్వాగతం పలికారు. జన చైతన్య యాత్రకు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు సంఘీభావం తెలిపి యాత్రలో పాల్గొన్నారు.మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ బిజెపి పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా జన చైతన్య యాత్ర సాగుతుందని అన్నారు. ఆదానీ సంపాదించిన 17లక్షల కోట్ల రూపాయల ఆస్తి బోగస్ అని, తప్పుడు పత్రాల తో,తప్పుడు లావాదేవీల తో అక్రమంగా సంపాదించాడని అన్నారు. బిజేపి పార్టీ కి వ్యతిరేకంగా పనిచేసే ఏ పార్టీతో నైనా కలిసిపని పనిచేస్తామని అన్నారు. మునుగోడులో సిపిఐ,సిపిఎం పొత్తు వల్లే బీఆర్ఎస్ గెలిచిందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సిపిఎం తో కలిసి పనిచేసిన పార్టీలే గెలుపొందాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాసాని ఆయిలయ్య, వీర్ల రమేష్, కొత్తగూడెం పిఏసిఎస్ ఛైర్మన్ మండే హనుమంతరావు, సుజాతనగర్ బీఆర్ఎస్ మండల కార్యదర్శి సత్యనారాయణ, ఎంపీటీసీ మూడు గణేష్, నాయకులు పెద్దమళ్ళ నరేంద్ర, భూక్యా శోభన్ తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్ విద్యార్థులకు ఉచితంగా పరీక్షా సామాగ్రి అందజేత



**రఘునాధపాలెం, మార్చి 21 (మనం న్యూస్) :** మండలంలోని చిమ్మాపూడి పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు పాఠశాల పూర్వ విద్యార్థులు ఉచితంగా కంబాక్స్ లు,పెన్నులు అందజేశారు. పదో తరగతి పరీక్షలకు సిద్ధం అవుతున్న చిమ్మాపూడి ఉన్నత పాఠశాల విద్యార్థులకు పాఠశాల పూర్వ విద్యార్థులు, ఫ్రెండ్స్ అందరూ కలిసి విద్యార్థులకు ఉచితంగా కంబాక్స్ లను,పెన్నులను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కొటేశ్వరమ్మ ,ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, ఫ్రెండ్స్ జోనెబోయిన.నవీన్, కుదురుపాక.సాయి, షేక్.నాగుల్ మీరా, జిన్నక.మహేష్, నారపోగు.పవన్, పావురాల.పవన్ కళ్యాణ్, పోతురాజు.వేణు, కడియాల.పవన్తో పాటు కార్యకమానికి కొల్లు. వెంకటేశ్వర్లు కొంత ఆర్థిక సహకారం చేశాడు. విద్యార్థులకు ఉపయోగపడే ఇలాంటి సేవ కార్యక్రమాలు చేసిన పూర్వ విద్యార్థులందరికీ డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ చిమ్మాపూడి గ్రామ కమిటీల తరుపున అభినందనలు తెలిపారు.

# రైల్వే లైన్ బైపాస్‌కు కుదిరిన లీజ్ అగ్రిమెంట్

**గార్ల, మార్చి 21 (మనం న్యూస్) :** గార్ల డోర్నకల్ మండలాల మధ్య నిర్మించనున్న రైల్వే బైపాస్ కొరకు ఆరున్నర ఎకరాలు 2 సంవత్సరాల కాలానికి లీజు ఇవ్వటానికి రైతులకు రైల్వే కాంట్రాక్టర్ల మధ్య అగ్రిమెంట్ కుదిరినట్లు మహబూబాబాద్ జిల్లా ఆర్.డి.ఒ కొమరయ్య తెలిపారు. మంగళవారం స్థానిక తహశీల్దారు కార్యాలయంలో ఆర్.డి.ఒ కొమరయ్య అధ్యక్షతన రైతులకు కాంట్రాక్టర్లకు మధ్య జరిగిన సమావేశంలో రైల్వే బైపాస్ నిర్మాణ పనుల అవసర నిమిత్తం ఆరున్నర భూమి 2 సంవత్సరాల కాలం పాటు లీజు కొరకు ఒక్క ఎకరాకి 1 లక్ష 40 వేల రూపాయలు, ఒక్కొక్క మామిడి చెట్టుకు నష్ట పరిహారంగా 3959 రూపాయలు కాంట్రాక్టర్ రైతులకు చెల్లించడానికి ఇరువురి మధ్య అగ్రిమెంట్ కుదిరినట్లు కొమరయ్య తెలిపారు. కాంట్రాక్టు పనులు 2 సంవత్సరాలలో పూర్తి కానియెడల సదరు కాంట్రాక్టర్ రైతులకు అధనంగా 10% చెల్లించాల్సి వస్తుందన్నారు.రైతులు ఏవిధంగా అయితే తమ భూములను అప్పజెప్పుతున్నారో లీజు అనంతరం కాంట్రాక్టర్



రైతులకు అదేవిధంగా భూములను అందించాలని అన్నారు. రెండు మూడు రోజులలో రైతులతో అగ్రిమెంట్ కాగితాలపై సంతకాలు తీసుకోవాలని ఆర్.డి.ఒ కొమరయ్య గార్ల డోర్నకల్ తహశీల్దారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్.డి.ఒ వెంట ఇ.ఇ శ్రీనివాసాచారి, డి.ఇ లు వెంకన్న, కిషోర్ గార్ల,డోర్నకల్ తహశీల్దార్లు రాము, స్వాతి బిందు, వివిధ శాఖల అధికారులు,గార్ల డోర్నకల్ రైతులు హరీష్, ఇందిరా, సత్తమ్మ, బాబు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ చిరుధాన్యాల మహోత్సవాలు

**కురవి, మార్చి 21 (మనం న్యూస్) :** అంతర్జాతీయ చిరుధాన్యాల మహోత్సవాలలో భాగంగా 'మానుకోట మహిళ మరియు శిశు మహోత్సవాలు' డోర్నకల్ ప్రాజెక్ట్ పరిధిలోని గుండ్రాతిమడుగు గ్రామంలో సర్పంచ్ జంగిలి హరిప్రసాద్ ఆధ్వర్యంలో సూపర్వైజర్ వహిదా బేగం అధ్యక్షతన ఐసిడిఎస్ గుండ్రాతిమడుగు వారు నిర్వహించడం జరిగినది.నేటి సమాజంలోప్రతి ఒక్కరి ఆహారంలో చిరు ధాన్యాలు తినటం ఎంతో ప్రాముఖ్యమైనది.అన్ని రకాల చిరు ధాన్యాలను సమ పాళ్లలో కలిపి ఉదయం ,సాయంత్రం అల్పాహారంగా,కొన్ని చిరు ధాన్యాలను మొలకెత్తిన గింజలుగా తినటం వలన మన శరీరానికి అన్ని రకాల విటమిన్లు సమపాలల్లో ఉండి ఆరోగ్యకరంగా ఉంటారని , మన తాత ముత్తాతలు వీటిని తినటం వలన ఆరోగ్యంగా వంద సంవత్సరాలు జీవించే వారు కానీ నేడు మనం వీటిని మరచి విటమిన్ల లోపం వల్ల చిన్న తనం లోనే కంటి,దంత సమస్యలు, జుట్టు తెల్లబడటం ,ఉరికనే అలసిపోవడం వంటి పలు రకాల అనారోగ్య సమస్యలను



ఎదుర్కోవలసి వస్తుందని సూచించడం జరిగినది. అలాగే నేటి నుండి ప్రతి ఒక్కరూ చిరు ధాన్యాలను ఆహారంలో భాగంగా తిని ఆరోగ్యంగా దృఢంగా ఉండాలని సూచించారు.మరియు స్టాల్ లో చిరు ధాన్యాలతో ఏర్పాటు చేసిన మొలక,ఉడక బెట్టిన గింజలు,వాటితో చేసిన తినుబండారాలను అక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరికీ తినిపించడం జరిగినది.ఇట్టి కార్యక్రమంలో వార్డు సభ్యులు బస్య భవాని, జాఫర్ ఖాన్, రాజు కార్యదర్శి రాము ,ఏఎన్ఎం సక్సేన, అంగన్వాడీ టీచర్లు సులోచన ,జ్యోతి ,రాజేశ్వరి, ఆశాలు గ్రామ ప్రజలు ,మహిళలు పాల్గొన్నారు.

## తునికాకు పెండింగ్ బోనస్‌లను వెంటనే విడుదల చేయాలి

**కొత్తగూడ, మార్చి 21 (మనం న్యూస్) :** తునికాకు 50 ఆకుల కట్టకు 5 రూపాయలు చెల్లించి తునికాకు పెండింగ్ బోనసులను వెంటనే విడుదల చేసి ప్రజలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ అఖిల భారత రైతు కూలి సంఘం సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలోఈరోజు స్థానిక తహసిల్దార్ కు మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీశైలం పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి పాల్గొని మాట్లాడుతూ ఆదివాసి ఏజెన్సీ గిరిజన ప్రాంతాలలో తునికాకును వేసవికాలం పంటగా భావిస్తూ ప్రతి సంవత్సరము తునికాకు సేకరణ చేస్తుంటారు కానీ వారికి శ్రమకు తగ్గ ఫలితం దక్కకుండా కాంట్రాక్టర్లు అధిక లాభాలు పొందుతూ సామాన్య ఆదివాసి పేద గిరిజన ప్రజలను మోసం చేస్తున్నారు అదేవిధంగా కొన్ని సంవత్సరంల నుండి తునికాకు బోనస్ డబ్బులను పెండింగ్లో పెడుతూ ప్రజలకు అందకుండా చేస్తున్నారు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి 50 ఆకుల తునికాకు కట్టకు 5 రూపాయలు చెల్లించి పెండింగ్ బోనస్ లను వెంటనే విడుదల చేయాలని వారు అన్నారు.

తునికాకు సేకరణ సమయంలో వన్యప్రాణుల విష సర్పాల బారిన పడి మరణించిన తునికాకు కూలీలకు 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వమే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ మరియు అఖిల భారత రైతు కూలి సంఘం నాయకులు బుర్కా బుచ్చి రాములు యాదగిరి యుగంధర్ చేరాలు గజ్జి సోమన్న జక్కుల సమ్మన్న మధ్యలో వెంకటేశ్వర్లు జింకల మహేష్ పిన్నింటి నారాయణరెడ్డి పిట్టల దేవేందర్ జుట్టు పోయిన రామచంద్రు గట్టి సురేందర్ తదితరులు పాల్గొన్నారు

# ఉపాధిహామీలో రూ. 16కోట్ల విలువైన పనులు

### గ్రామ పంచాయతీలలో హరితహారంలో రాసుకున్న మొక్కలు ఒకటి........బిల్లు మరొకటి

### గడిచిన మూడు సంవత్సరాల నుండి మండలంలో 1688 పనులు

**తుంగతుర్తి, మార్చి21(మనం న్యూస్):** ఉపాధిహామీ పనుల్లో అధికారులు కార్యదర్శి సిబ్బంది మమేకమై పనిచేసినప్పుడే అభివృద్ధి ముందుకు సాగుతుందని నిర్లక్ష్యాన్ని విడాలని, అవినీతి జరిగితే ప్రతి ఒక్కరు బాధ్యులేనని సూర్యాపేట డీఆర్డీవో పిడి కిరణ్‌కుమార్ హెచ్చరించారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో జిల్లాలోని సంబంధిత శాఖ అధికారులతో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం 12వ విడత సామాజిక తనిఖీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీ పనులు కీలక పాత్ర గ్రామ కార్యదర్శిదేనని అతని ఆధ్వర్యంలో ఫీల్డ్ అసిస్టెంట్లు పనిచేయల్సి ఉంటుందని తెలిపారు. మూడు సంవత్సరాలకు గాను 16కోట్ల 30లక్షల వ్యయంతో ఇందులో 1688 పనులు సుమారు 13కోట్ల వేతనాలు ఇచ్చారని తెలిపారు. వివిధ గ్రామ పంచాయతీలలో హరితహారంలో భాగంగా మొక్కలు ఎక్కువగా ఇచ్చినట్లు రాసుకొని బిల్లులు కాజేసి చేసినట్లు తనిఖీలు వెల్లడైందని సంబధిత సిబ్బందికి మెమో ఇస్తూ రికవరీ చేస్తామని అన్నారు. మొత్తం 24గ్రామపంచాయతీలలో సుమారు 12లక్షల రికవరిని వివిధ పనుల నుండి తిరిగి తీసుకున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో భీమ్‌సింగ్‌నాయక్, ఏపీఒ వెంకన్న, సామాజిక తనిఖీ ఆడిట్ కోఆర్డినేటర్‌గా రమేష్, ఏ రమేష్, రాజు, నాగరాజు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు నల్లు రామచంద్రారెడ్డి, గుజ్జ పూలమ్మ, యాకునాయక్, వీరోజి శారద, మండల కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# మనం మహబూబాబాద్

## మామిడి కాయకు రక్ష ఫ్రూట్ టెక్ కవర్

### – 40 రోజుల్లోనే కాయ సైజుకు వచ్చి కలర్ వచ్చేస్తుంది

**గార్ల, మార్చి 21 (మనం న్యూస్)** : మామిడి తోటలలోని కాయలకు ఫ్రూట్ టెక్ కవర్లు రక్షణగా నిలుస్తున్నాయి. గార్ల మండలంలోని పినిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన పులిచింతల ఉపేందర్ రెడ్డి అనే మామిడి తోట యజమాని హార్టికల్చర్ అధికారుల



సూచనల మేరకు తన 20 ఎకరాల మామిడి తోటలో చెట్లకు కాచిన మామిడి కాయలకు ఫ్రూట్ టెక్ కవర్లను కట్టడం వలన కాయ సైజు పెరుగుతున్నదని అంతేకాక కేవలం 40 రోజులలోనే కాయ కలర్ కు వచ్చేస్తుందని తెలిపారు. ఒక్కొక్క ఫ్రూట్ టెక్ కవర్ కేవలం 2 రూపాయలు మాత్రమే కావడంతో తన 20 ఎకరాల మామిడి తోటలోని చెట్లకు కాచిన కాయలకు ఈ కవర్లను కట్టినట్లు యజమాని ఉపేందర్ రెడ్డి తెలిపారు.ఈ కవర్లను కట్టడం వలనే చీడ పురుగులు, కోతుల భారీ నండి మామిడి కాయలకు రక్షణ కూడ లభిస్తున్నదని యాజమాని ఉపేందర్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని అందించిన బ్యాంక్ మేనేజర్

**గూడూరు, మార్చి 21 (మనం న్యూస్)** : గూడూరు యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో గూడూరు ప్రభుత్వ బాలికల పాఠశాలలో పదవ తరగతి చదువుచున్న విద్యార్థినిలకు పరీక్షల



నిమిత్తం బ్యాంకు మేనేజర్ బన్సీలాల్ మంగళవారంనాడు పరీక్ష సామాగ్రి అయిన ప్యాడ్లు, పెన్నులు,పెన్సిల్లు,రబ్బర్లను ఉచితంగా అందజేశారు.అనంతరం బాలికలను ఉద్దేశించి మేనేజర్ బన్సిలాల్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో ప్రతి ఒక్కరూ లక్ష్య సిద్దిగా ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. ఉన్నత చదువులు చదివి స్థిరపడాలని భవిష్యత్తులో సమాజంలో తోటి వారికి సహాయపడాలని తల్లిదండ్రుల కలలు నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ స్వరూప , తోటి ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## నేడు కవి సమ్మేళనం

**తొర్రూరు టౌన్, మార్చి 21 (మనం న్యూస్) :** శోభకృత్ ఉగాది పర్వదిన వేడుకలను స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం సాయంత్రం ఘనంగా నిర్వహించినున్నట్లు ఆలయనిర్వాకులు డాక్టర్ కుందూరు రాజేందర్ రెడ్డి, స్థాన చార్యులు ఓలేటి యాదగి రాచార్య ఆరుట్ల శ్రీకాంత చార్యులు ఒక ప్రకటనలో తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయం నెలకొల్పి 21 సంవత్సరాలు కావస్తుందని, ప్రతి ఏడు ఆలయ ప్రాంగణంలో సాయంత్రం ఉగాది వేడుకలను నిర్వహిస్తూ,పంచాంగం శ్రవణం తదుపరి కవి సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం సాయంత్రం పంచాంగం అనంతరం కవి సమ్మేళనం నిర్వహిస్తున్నామని పాల్గొనే కవులు ఇమ్మడి రాంబాబు సెల్ నంబర్9866660531 కు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు.

## నేడు కొండలమ్మ అమ్మవార్లను దర్శించుకోనున్న ఎమ్మెల్యే హరిప్రియ

**గార్ల, మార్చి 21 (మనం న్యూస్) :** గార్ల మండల పరిధిలోని పినిరెడ్డిగూడెం గ్రామ శివారులో ప్రతి ఏడు ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మూడు రోజులు నిర్వహించే కొండలమ్మ జాతరలో భాగంగా నేడు ఉగాది రోజున జరిగే జాతరలో ఇల్లందు ఎంఎల్ఏ బానోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్ పాల్గొని అమ్మవార్లను దర్శించుకోనున్నట్లు గార్ల మండల బిఆర్ఎస్ అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్ మంగళవారంనాడు ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఉదయం 10:30న గంటలకు శ్రీశ్రీశ్రీ కొండలమ్మ తల్లి దేవాలయంకు ఎంఎల్ఏ వస్తున్నందున బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, జడ్పిటిసి, ఎంపీపీ, ఎంపిటీసీలు పిఎసిఎస్ చైర్మన్ , వైస్ చైర్మన్, సొసైటీ డైరెక్టర్లు, కోఆప్షన్ సభ్యులు, సర్పంచులు, ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులు, టిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ సభ్యులు, ఆత్మ కమిటీ సభ్యులు, రైతుబంధు కమిటీ అధ్యక్షులు, కోఆర్డినేటర్లు,అన్ని గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు, అన్ని అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొనాలని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని లక్ష్మణ్ నాయక్ కోరారు.